Registered No. 1118

విడిప - 8 అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 21-10-41 మంగళవారము MADRAS, TUESDAY OCTOBER 21, 1941 ★ No. 198

WANTED

WRITE TO-DAY FOR OUR FREE Illustrated Booklet and Prospectus with specimen of our Beautiful Art Calendar's Albums and Earn Rs. 50/- to Rs. 100/- monthly by securing orders. No Risk, No Security. Apply, **Glasgow Printing Co., Howrah.**

WANTED CANDIDATES FOR Station Master's training. Free quarter. Railway fare paid. Scholarship Rs. 60. Apply with Re. 0-1-6 to Director All-India Railway Commercial & Telegraph School, Faiz Bazar, Chowk, Delhi.

WANTED 30 PAID AGENTS throughout Adoni, Alur and Bellary Taluks on Rs. 30-2½-50. Investment Rs. 50/- in Shares. Mr. H. Bojji Reddy, Gejjihalli, Harivanam Post, Adoni Tq, is appointed as our Branch Manager, Apply to The Indian Investment Trust Limited, Ottapalam.

NOTIFICATION

THE MUNICIPAL COUNCIL, Ongole in its Resolution No. 316 dated 26-9-41 has expressed its intention to levy lighting tax to provide for expenses connected with the lighting of the Municipality at ½% half yearly on the annual value of buildings with effect from 1-4-42. The public are, therefore, hereby informed that they may put in objections, if any, to the commissioner of the Municipality, within one month from the date of publication of this notification in the Guntur District Gazette. Objections which are received thereafter cannot be considered.

(Sd.) Mhd. Mehdi Hassan,
Commissioner.

డెక్కన్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్,

హెడ్డాఫీసు: బెజవాడ.

కావలెను

నైజాము రాష్ట్రములో ప్రతి నిధ్యము లేని అన్ని జిల్లాలలోను ముఖ్య పట్టణములలోను, మంచి లాభ దాయకమైన మరతులపై పనిచేయుటకు, అర్హులైన జెంట్లు, రిప్రెజంటేటీవులు కావలెను.

వివరములకు హెడ్డాఫీసునకు గాని లేక హైద్రాబాద్ ఆఫీసునకు గాని వ్రాయుడు.

హైద్రాబాద్ ఆఫీసు: చీఫ్ ఏజెంటు, వి. రామప్పరెడ్డిగారు దేశముఖ్-మునగాల రాజాగారి బంగాళా, పత్తేనుల్తాన్ లేన్, స్టేషన్ రోడ్డు, హైద్రాబాద్ (డక్కన్.)

నగల క్రయ విక్రయం

వివేకవంతులు యిప్పుడు తమ ప్రాత, మోటునగలను, లోగడ టి,ఆర్. శాకర్ అండ్ సన్సుకు సంబంధించిన టి.కే. శాకర్, 58, వాల్‌టాక్సరోడ్డు పి. టి. మద్రాసు. ద్వారా ఇప్పుడు అమ్ముదురు.

బహిష్టు వికారణమువల్ల నైన ఆగిపోయిన గర్భము మున్నగువాటికి "ఋతుప్రవర్తిని" గవర్నమెంటు రిజిస్టర్డు, నిరపాయకరమైనది. ఒకరోజులో చక్కపరచును, రు. 2/- "వర్తిని" సంతాననిరోధమునకు శాస్త్రీయముగ రు. 1/8-. శాశ్వతమునకు రు. 3/- Kaviraj R. N. Chakravarty, 24, Debendra Ghosh Road Bhowanipore. Calcutta. Phone South 308.

ఇండియన్ బ్యాంకు, లిమిటెడ్.

మద్రాసులోను, మద్రాసు రాజధానిలో వున్న వారి బ్రాంచీలయందును, యిప్పుడు యీ క్రింద తెల్పిన వడ్డీ రేట్ల ప్రకారం ఫిక్సెడ్ డిపాజిట్లను తీసుకొనుచున్నారు.

ఒక్క సంవత్సరమునకు... నూటికి సంవత్సరమునకు 2½

రెండుసంవత్సరములకు... నూటికి సంవత్సరమునకు 2¾

రోజాపుష్పలేహ్యం

మధురమయినది. మలబద్ధము, అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి మొ॥ వాటిని హరించి కాలవిరేచనమును చక్కగా కలిగించును. 15 తు॥డబ్బి రు 0-10-0 వి.పి. చార్జి రు 0-7-0

పి. శి. ఏ. అండు కంపెని, No. 2 ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా

లయన్ బ్రాండు వనస్పతి

అన్నివిధములగు వంటలకు, వేపుళ్లకు శ్రేష్టమైనది. అతి శుభ్రమైనది. దానిలో విటమిన్లుగలవు. నేతి కంటె చౌక. 10, 5, 2, 1 పౌను డబ్బాలలో దొరకును. ఇది చేతితో తాకబడక గాలిదూరని క్రొత్త డబ్బాలలో ప్యాక్ చేయబడినది.

డిస్ట్రిబ్యూటర్లు:—

మెసర్సు ప్యారీ అండ్ కంపెనీ, లిమిటెడ్.

ఉచితము

నెలకు రూ 675 లు సంపాదించుకొనుడు.

మీరు నెలకు రూ 675 లు సంపాదించుకొనవలెనన్నచో మా అమెరికన్ న్యూ గోల్డు యేజన్సీని తీసికొనుడు. ఇది నీటురాతిపై మంచి బంగారమువలె నుండును. అన్నిరకములైన ఆభరణములు తయారు చేయబడి మావద్ద స్టాకు చేయబడినవి. 4 తు॥ అమెరికన్ న్యూగోల్డు ఒక జత చెవిపోగులు, ఒక జత ఫాన్సీ గాజులు, బొంబాయి ఫ్యామస్ ఉంగరము కాంపిల్సుగా పంపబడును. శ్రద్ధగా పనిచేయువారలకు అన్ని సౌకర్యములు యివ్వబడును. ఆభరణములు పూర్తి క్యాటలాగు, ఏజన్సీ మరతులు ఉచితముగా పంపబడును. నేడే వ్రాయుడు. (2-148)

American New Gold Co.,
Post Box No. 61 (A. M.) Lahore (India)

NACET BLADES

నాసెట్ బ్లేడ్లు

తృప్తికరమగు క్షౌరమును, సుఖముగాను, సునుపుగానుచేయును. నాసెట్ బ్లేడ్లు ఆశ్చర్యమగు చౌకధరలలో మీకు అన్నియు సమకూర్చును. ఒక్క బ్లేడు మీకు చేయు హెచ్చుక్షౌరములకు మీ రాశ్చర్య మొందెదరు.

I.N.B.2.

గుమాస్తా అక్కర లేదు



ప్రకటన

ముడిబియ్యము, తవుడు, పిండి వగైరాలకు మాకు వ్రాసి కనుగొనుడు. జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

USHA RICE MILL CO., LTD.
33, Tollygunge Circular Road,
Tollygunge, Calcutta.

ఒంగోలు పురపాలక సంఘమువారు

26-9-41 వ తేదిగల 316 వ తీర్మానములో బస్తీలో దీపముల ఖర్చుకు గాను 1-4-42 నుండి అర్ధసం॥ 1 కి ఇండ్లయొక్క ఆర్యుయల్ వాల్యులమీద రు 100 కి 0-8-0 చొప్పున లైటింగు టాక్సును విధించుటకు గాను తమ అభిప్రాయమును తెలియపరచియున్నారు. గనుక అందరకును యిందు మూలముగా తెలియపరచునది ఏమనగా ఈ ప్రకటన గుంటూరుజిల్లా గెజెటులో ప్రకటింపబడిన నెలదినములలోగా సదరుపన్నును విధించుటకు తమకు ఆక్షేపణలు వున్నయెడల సదరు ఆక్షేపణలను ఒంగోలు మున్సిపాలిటీ కమీషనరుగారికి తెలియపరచుకొనవచ్చును. అటుపిమ్మట రాబడు ఆక్షేపణలు ఆలోచించబడవు.

మున్సిపల్ ఆఫీసు ఒంగోలు 13-10-41 } (సం) మహమ్మద్ మెహిదీ హసాన్, కమీషనరు

నోటీసు

గుడివాడ డి॥ ము॥ కోర్టులో
O. S. No. 102/1941

వాది:—మున్నలూరి సుబ్బయ్య.

ప్రతివాదులు:— 1. గొర్తి పున్నయ్య శాస్త్రి, 2 యీ రామయ్య.

వాదిపేర 1, 2 ప్రతివాదులు 7-5-1930 తేదీన వ్రాయించి యిచ్చిన ఆస్వాధీనపు తనఖాపత్రమునుబట్టి పై నెంబరునదావా దాఖలుచేయగా 2 వ ప్రతివాదికి దావానోటీసు నిమిత్తం 14-11-1941 తేదీకి వాయిదా వేయబడినది గాన యేమైనా ఆక్షేపణలున్నయెడల వాయిదారోజు కోర్టువారి యెదుట హాజరై మనవిచేసుకునేది. లేనిచో ఎక్స్‌పార్టీ చేయబడునని తెలుసుకునేది.

(సం) ఉప్పలూరి కనకసత్యనారాయణమూర్తి
వాది తరఫు వకీలు.

శ్రీదుర్గాకళామందిరము

బెజవాడ.

18-10-41 శనివారం మొదలు

సుందరం సౌండు స్టూడియోస్ లిమిటెడ్ వారి కొత్త పౌరాణిక తెలుగు టాకీ

హారవిలాసం

(తేక)

శివరాత్రి మహాత్మ్యం

గగ్గయ్య, పారుపల్లి, పద్మ, లక్ష్మీకాంతం నటించిన ఫిల్ము

బ్రిటిషు న్యూస్‌రీలోను వారి తెలుగు యుద్ధవార్తాఫిల్ము చూపబడును.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ

హెడ్డాఫీసు: ఏలూరు.

శాస్త్రోక్తమైన, గుణవంతములయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.

కేటలాగు ఉచితము.

నోటీసులు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే కంపెనీ లిమిటెడ్.

(ఇంగ్లాండులో ఇన్‌కార్పొరేటు కాబడినది)

1941 డిశంబరు 1 వ తేదీనుండి 1942 నవంబరు 30 వ తేదీవరకు ఒక సంవత్సరకాలము బెజవాడ స్టేషనులో సైకిల్సు స్టాండ్సువద్ద రుసుములను వసూలు చేసికొనుటకు టెండర్లు.

ఒక సంవత్సరకాలం 1941 డిశంబరు 1 వ తేదీనుండి 1942 నవంబరు 30 వ తేదీవరకు బెజవాడస్టేషన్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి రెండు చివరలయందున్నూ సైకిల్ స్టాండ్సు వద్ద రుసుములను వసూలు చేసికొనుహక్కుకు గాను 1941 నవంబరు 5 వ తేదీ బుధవారము మధ్యాహ్నము 12 గం॥లవరకు మద్రాసు, ఎం. & ఎస్. ఎం. రైల్వే జనరల్ ఆఫీసులలోని, చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంటు గారి ఆఫీసులో సీల్డు టెండర్లు తీసికొనబడును. కవర్లమీద "బెజవాడలో సైకిల్ స్టాండ్సుకు టెండర్లు" అని వ్రాసి టెండర్లను రిజిస్టర్డు పోస్టుద్వారా గూడ పంపుకొనవచ్చును.

2. వ్రాసియివ్వవలసిన కంట్రాక్టు ఫారము మద్రాస్ ఎం. ఎస్. ఎం. రైల్వే జనరల్ ఆఫీసులలో చీఫ్ ఆపరేటింగ్ సూరింటెండెంటువారి ఆఫీసులో చూచుకొనవచ్చును. సదరు ఫారము, బెజవాడ డిస్ట్రిక్టు ట్రాన్సపోర్టేషన్ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) వారి ఆఫీసులోను, బెజవాడ జాయంటు స్టేషన్ మాస్టరుగారి ఆఫీసులోను గూడ చూచుకొనవచ్చును.

3. ఒక్కొక్క సైకిలుకు మూడు పైసలు మాత్రమే రుసుము విధించవలెను. అంతకంటె యే సందర్భములోను యెక్కువ వసూలు చేయగూడదు.

4. అంగీకరించబడిన టెండరు దారుడు, టెండరు అంగీకరింపబడిన వెంటనే, మూడు నెలల బాడుగకు సమానమైన మొత్తమున్నూ, అగ్రిమెంటు వ్రాసి దస్కతు చేసిన తరువాత కంట్రాక్టు సక్రమముగా నిర్వహించుటకు డిపాజిట్టుగా రు. 50/-లు (ఏబదిరూపాయలున్ను) చెల్లించవలెను.

5. అన్నిటికంటె హెచ్చుగానున్న టెండరుగాని లేక మరియొక టెండరునుగాని అంగీకరింపవలసిన బాధ్యత కంపెనీవారికి లేదు.

6. ప్రతిరోజు ఉదయము 6 గం॥ లు మొదలు రాత్రి 10 గంటలవరకుగాని లేక రైల్వేవారి అధికారము పొందిన ఉద్యోగి అప్పుడప్పుడు నిర్ణయించు వేళలో గాని కంట్రాక్టరుగాని లేక అతని యేజంటుగాని సైకిల్ స్టాండువద్ద హాజరై యుండవలెను.

7. ఎవరైనను తన టోకెను (సర్టుబిళ్ల) పోగొట్టుకొన్నయెడల అతనితాలూకు సైకిలు అతనికి తిరిగి యిచ్చినచో ఆ బాధ్యత కంట్రాక్టరుపైననే యుండును. లేదా సదరు సైకిలును పోలీసువారికి వశపరుపవలెను.

8. వాపసు తీసికొనని సైకిళ్లను ఆరోజుననే పోలీసువారికి వశపరచవలెను.

9. కంట్రాక్టరు వశమున నున్నంతసేపు, ఏదైన సైకిలు పోయిన గాని, పాడైపోయిన గాని, లేక యేభాగమైన పోయిన గాని, సదరుబాధ్యత కంట్రాక్టరుపైనే యుండును.

10. టెండరు అంగీకరింపబడిన కంట్రాక్టరు,

(ఏ) టెండరు అంగీకరింపబడిన పదిహేను రోజులలోగా అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను

(బి) పైన తెలిపిన మరతులలో నేదైన సక్రమముగా నిర్వహించక పోయినను

(సి) అగ్రిమెంటు ప్రకారము మరతులను నిర్వర్తించకపోయినను

అతడు తన సెక్యూరిటీ డిపాజిటు మొత్తమును వదలుకొనవలసి వచ్చును.

ఆర్. డి. కే. మేనాడ్డు,
చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్.

నెల్లూరు జిల్లాకోర్టులో
O. P. No. 72 of 1941.

పిటిషనర్:—ఇలపావులూరు వేంకటేశ్వర్లు.

రెస్పాండెంట్లు:—1. వెల్లలూరు రామయ్య. 2. ఆ వీరయ్య.

కోవూరు తాలూకా అల్లూరు కాపురస్థుడు ఇనగలూరు వెంకయ్య తే 23-8-1941 దిన చనిపోయినాడనిన్నీ, వారు చనిపోవుటకుముందు తే 14-8-41 దిన వీలునామాను వ్రాయించినానని న్నీ, సదరు వీలునుప్రకారం వారితాలూకు ఆస్తి అంతయు పిటిషనరుకు సంక్రమించినదనిన్నీ అంగుకు ప్రొబేట్‌నిమిత్తం పిటిషన్ దాఖలు చేసియున్నాడు. ఇందునుగురించి ఆక్షేపణలున్నవారు తే 24-10-41 దిన పగలు 10 గం॥ లకు ఖుర్దునగాని వకీలుద్వారాగాని యీ కోర్టులో హాజరై తెలుపుకోవలసినది. లేనయెడల పరోక్షమందు విచారించబడి తీర్మానం చేయబడును.

(Sd.) B. Ramaswamiah,
Advocate for Petitioner.

గంటల పంచాంగం

శ్రీ వ్యయ సం॥ కార్తీక శు॥ ద్వితీయ
1941 సం॥ అక్టోబరు 22 బుధవారం

బు॥ వి ప 2-54 నిళా రా 10-14 వర్జ్యం రా 1-58 మొ 3-28 కు.

శు॥ తృతీయ అక్టోబరు 23గురువారం

గు॥ తృ ప 12 53 అనూ రా 8-33 వర్జ్యం రా 1-42 మొ 3-12 కు.

ఆంధ్రపత్రిక
1941 సం॥ అక్టోబరు 21-న తేది
మంగళవారము

ఆఫ్ఘనిస్థాన్ తాటస్థ్యము

జర్మను, ఇటాలియను జాతీయులను ఆఫ్ఘన్‌స్థానమునుండి వెడలగొట్టవలెనని, బ్రిటిషు-రష్యా ప్రభుత్వములు స్నేహపూర్వకముగా నొసగిన సలహాను వెంటనే అంగీకరించుటలో ఆఫ్గను ప్రభుత్వము చాల వివేకమును, దూరదృష్టిని కనుపరచినది. ఆఫ్గనుస్థానమున నున్న జర్మనులసంఖ్య చాల తక్కువేయను విషయము నిజమే. జర్మను రాయబారి కార్యాలయోద్యోగులు గాక, మిగిలిన జర్మనులసంఖ్య 90 కంటె మించలేదు. ఇటాలియనుల సంఖ్య గూడ అంతకంటె అధికముగ నుండదు. అయినను వీరొనర్పగల కుట్రలగురించి, బ్రిటిషు అధికారులకును, రష్యను అధికారులకును ఆందోళనగ నున్నది. వారాకుట్రల వలన, ఆఫ్గన్‌స్థానమున అశాంతి కల్గింపవచ్చును. ఆఫ్గన్‌స్థానము శత్రులకు ఆశ్రయము గాకుండ చేయుట, భారతదేశరక్షణకు ప్రధానావశ్యకోముగ బ్రిటిషుప్రభుత్వము మొదటి నుండియు భావించుచున్నది. జర్మనులచట తమకుట్రల సాగింపగల్గిన యెడ,అటు పర్షియాయందలి బ్రిటిషు రష్యను సైన్యములకును, ఇటు భారత దేశ రక్షణకును గూడ ఎప్పటికైన ప్రమాదము గలుగవచ్చును.

గత మహాసంగ్రామము నందలి సంఘటనలను గమనించినచో, బ్రిటిషు అనుమానములు నిరాధారమైన వని చెప్పుటకు వీలు లేదు. 1914 సంవత్సరమున ఐరోపాలో సంగ్రామము ప్రారంభమైన కొలది రోజులలోనే, పర్షియా యందు జర్మనుల కుట్రలు విపరీతముగ పెరిగిపోయెను. కొందరు జర్మను కుట్రదారుల ప్రోత్సాహముతో,పర్షియను సైన్యములు కొన్ని తిరుగబాటు చేసి బ్రిటనుకు చాల ఆందోళనను గల్గించెను. పర్షియానుండి ఆఫ్ఘన్‌స్థానమునకు వచ్చిన జర్మనులు కొందరు, ఆఫ్ఘన్‌స్థానమున తిరుగబాటులు లేవదీయించి, ఆఫ్ఘన్ ప్రభుత్వమును భారతదేశముపై దండెత్తునటుల చేయుటకు చాలవరకు ప్రోత్సహించిరి. ఆ కుట్రలనుండి తప్పించుకొనుటకు అప్పటి అమీరగు హబీబుల్లాఖాన్‌గారు తన ప్రతిభాపిశేషముల నన్నిటిని ఉపయోగింపవలసి వచ్చెను. ఒక సమయమున, ఆఫ్ఘన్ ప్రభుత్వము, టర్కీ, జర్మను ఆస్ట్రియా రాయబార వర్గములకు కాబూలునందు స్వాగత మొసగి బ్రిటిషు రాయబారవర్గమును వేళాకోళము చుటవలన, ఆఫ్ఘన్‌స్థానము శత్రువర్గమున చేరునని గూడ బ్రిటిషు ప్రభుత్వము తలంపవల్సి వచ్చెను. అపుడు మిత్రమండలి సైన్యములు పర్షియాను ఆక్రమించి, టర్కీ సైన్యములను యుద్ధరంగమున నోడించిన పిదపగాని,ఆఫ్ఘన్ ప్రభుత్వము జర్మను కుట్రదారుల వెడలకొట్టజాలక పోయెను. అట్టి పరిస్థితులు మరల ఇపుడు గూడ యేర్పడుట బ్రిటిషు, రష్యనుప్రభుత్వముల కిష్టము లేదు.

ఆఫ్గన్‌స్థానమునుండి జర్మనుల వెడలగొట్టుటకంగీకరించుటచే,ఆఫ్గన్‌స్థాన మిక మిత్రమండలికి ప్రతికూలమగు నైఖరి నవలంబింపదని గూడ బ్రిటిషు ప్రభుత్వమునకు పూర్తిగ నమ్మక మేర్పడును. పర్షియా ప్రభుత్వముగూడ, మొదటనే ఇటులు వ్యవహరించియున్నచో, ఆంగ్ల-రష్యను సైన్యములు దేశమును ఆక్రమించవలసివచ్చేదే గాదు. దాని ఫలితముగ ఉభయజాతులకును పొరపులు దయించెడివి గాదు. పర్షియా, ఆఫ్గన్‌స్థానముల రెంటిని, బ్రిటిషు ప్రభుత్వము మొదటి నుండియు తన సామ్రాజ్యరక్షణకు వెలుపలి ప్రాకారములుగ పరిగణించుకొనుచున్నది. అట్టిచో, ఆ దేశములు శత్రుహస్తగతము గాకుండ జూచుటకు తనశక్తినంత నుపయోగించుట కు సంశయింపదని పర్షియా యందలి మాజీప్రభుత్వము గమనింపకపోవుట శోచనీయము. ఆఫ్గను ప్రభుత్వము ఇపుడు అట్టి పద్ధతుల ననుసరింపక - జర్మను ఇటాలియను జాతీయులకు, భారతదేశము, ఇరాక్ లమీదుగా టర్కీగుండా స్వదేశమునకు జనుటకు రహదారిని మూసివేసింది—వారిని పంపివేయుట కంగీకరించుటచే ఆఫ్ఘన్‌స్థానపు తాటస్థ్యమును నిలచెను బ్రిటిషు రష్యా ప్రభుత్వములతో స్నేహభావమును గూడ కాపాడుకొనుచున్నది.

అమెరికాలో ఇండియా యేజెంటు జెనరల్

అమెరికా సంయుక్తరాష్ట్రములందు ఇండియా ఏజెంటు జనరల్‌గా నియమింపబడిన సర్ గిరిజా శంకర్ బాజ్‌పాయ్‌గారు యీ దేశమును వీడుటకు ముందు బొంబాయిలో అసోసియేటెడు ప్రెస్ ప్రతినిధితో సంభాషించుచు యునైటెడ్ స్టేట్సులో భారతదేశపక్షమున పనిచేయుచున్న ట్రేడు కమిషనరుయొక్కయు, కొనుగోలు సంఘముయొక్కయు విధులను సమన్వయము చేయుటయును, ఇండియాకును సంయుక్తరాష్ట్రములకును మధ్య మిత్రభావమును పెంపొందించుటయును తమ ముఖ్యవిధులని చెప్పి యుండిరి. రాజప్రతినిధి సర్ గిరిజా శంకర్‌గారికి సందేశమంపుచు "యునైటెడ్ స్టేట్సులో భారతదేశముయొక్క క్షేమాభివృద్ధులను గమనించు" యుద్యమము దు విజయము కలుగుగాక యని ఆశీర్వదించిరి. భారతదేశక్షేమమును గమనించుటయు, ఉభయదేశములమధ్య సామరస్య మేర్పరుచుటయు అను సామాన్యసూత్రములను ప్రకటించుట తప్ప, ఏజెంటు జనరలుగ వీరేయేపనులను నిర్వర్తించెదరో, వీరియధికారములెట్టివో, వీరెవ్వరి యధికారమునకు లోబడి యుండెదరో ఈ మొదలగు సంశయములపై ఇదమిత్థ మని ఇంతవరకు ఏ విధ మగు ప్రకటన గాని చేయబడలేదు. భారతదేశపక్షమున ట్రేడు కమిషనరుగ శ్రీ మల్లిక్‌గారుండనే యున్నారు. కొత్తగా కొనుగోలు సంఘమునకు సర్ షణ్ముఖం చెట్టిగారధ్యక్షులుగ నియమింపబడినారు. ఈ విధముగ ఆర్థిక, వాణిజ్య శాఖలు రెండును వీరిరువురిచే నిర్వహింపబడును గదా; ఇక పిటిషను సమన్వయము చేయుట యనగా నేమో సర్ గిరిజాగారు గాని, ప్రభుత్వము వారు గాని స్పష్టపరచి యుండవలసినది. సర్ గిరిజాశంకర్‌గారి నియామకము విదేశాంగశాఖకు చేరియుండుటచే వీరు ఉద్యోగరీత్యా రాజప్రతినిధికే బాధ్యులై యుందురు, కాని నూతన కార్యనిర్వాహక వర్గము వారికి లోబడి యుండవలసిన పని లేదు. ఇంతేకాక, సర్ గిరిజాగారు భారతప్రభుత్వముతో నేరుగ వ్యవహరింతురో, లేక బ్రిటిషు రాయబారకార్యాలయము ద్వారా వ్యవహారములు నడిపెదరో తెలియదని మా సిమ్లా విలేఖరి వ్రాయుచున్నాడు. నేరుగ భారతప్రభుత్వముతో వ్యవహరింపజాలని పక్షమున, తక్కిన అధినివేశముల ఏజెంట్లు జనరల పదవికిని, ఇండియా ఏజెంట్ జనరల్ అంతస్థునకును ఎక్కడను సామ్యముండదు. ఇన్నిమినహాయింపులతో, మరియు నిన్నిసంశయములతో ఈ యేజెంట్ జనరల్ పదవి కేవల మొక అజాగళస్థనముగ నుండిపోయినను కొంత మేలే. కాని, అట్లూహించుటకును వీలు లేదు. సర్ గిరిజాశంకర్‌గారి కింద పని చేయుటకు ముగ్గురు కార్యదర్శులు నియమింపబడినారు. గిరిజాశంకర్‌గారు భారతీయుడగుటచే భారమును సమతూకముగ చేయుటకో యనునట్లు ఈ పదవులు మూడింటికి ముగ్గురు ఐరోపీయులు నేరి శ్రీ గిరిజా శంకర్‌గారికి అంటగట్టినారు! ఈ సిబ్బంది కంతకును ఏటేట కొన్నిలక్షలు ఖర్చగుట తప్పదు. కావున, ఈ నియామకమువలన భారతదేశమున కొనగూడెడి నష్టముకంటె లాభ మధికమని ప్రస్తుత మెవ్వరును చెప్పజాలరు.

సర్. గిరిజాశంకర్‌గారు వ్యక్తిగతముగ సమర్థులే కావచ్చును. అయినను, ఏజెంట్ జనరల్‌పదవికి సర్ షణ్ముఖంచెట్టిగారి వలె, అధికారేతరుల నెవ్వరినైనను నియమించియుండవలసినది. అదియునుగాక బర్మా సింహళరాయబారములు రెంటియందును శ్రీ గిరిజా శంకర్‌గారు అధికార చిత్తవృత్తినే ప్రదర్శించిరి గాని, జాతీయభావ మూని ప్రజల విశ్వాసమును బడయలేకపోయిరి. ఇదివరకు లేని జాతీయాభిమానమును ఈ నూతనపదవియందు వీరవలంబింతురనుకొనుటకు అవకాశము లేదు.

భారతదేశమున బ్రిటిషువారవలంబించుచున్న వైఖరి అమెరికను ప్రజలలో కొందరికి నచ్చుట లేదు. యుద్ధము ముగియువరకు అమెరికా ప్రజాభిప్రాయమును బ్రిటిషువారు తమకు సుముఖముగ జేసికొనవలయును. తక్కిన అధినివేశముల ప్రతినిధులతోబాటు ఇండియా పక్షమున గూడ యొక్కరిని అమెరికాయందు నియమించినచో అధినివేశములతో బాటు ఇండియాకుగూడ సమానాధికారమును ప్రసాదించినట్లు అమెరికను ప్రజలకు నచ్చజెప్పవచ్చును. అదియును గాక, అమెరికా సంయుక్తరాష్ట్రములందు పర్యటనము చేసి ఇటీవలనే తిరిగివచ్చిన శ్రీమతి కమలాదేవిగారు చెప్పినట్లు భారతదేశ పరిపాలనను గూర్చి అమెరికాలో ఆంగ్లేయులు చేసెడి ప్రచారమెందును అక్కరకు వచ్చుట లేదు. కనుక ఉన్నతోద్యోగములందున్న భారతీయులను కొందర నాదేశమునకు గోంపోయి బ్రిటిషుప్రభుత్వము పక్షమున ప్రచారము చేయించుకొనవచ్చును. సర్ గిరిజాశంకర్‌గారు బ్రిటిషు ప్రభుత్వము వారి చేతులలో కీలుబొమ్మయై పైయను మానములను దృఢపరచెదరో, లేక తాము ప్రకటించినట్లు భారతీయుల ఉన్నత సంప్రదాయములను, నిజమగు జాతీయాశయములను అమెరికను ప్రజల కెరింగింతురో చూడవలసియున్నది.

"వివాదములకిది సమయము గాదు"

భారతదేశ శ్రేయమే ప్రధాన లక్ష్యము

వివిధపక్షములకు డా॥ సి. ఆర్. రెడ్డిగారి హితవు

బ్రిటన్ కర్తవ్యము : భారతీయుల విధి

చెన్నపురి, అక్టోబరు 21:—

ఆంధ్రవిశ్వవిద్యాలయోపాధ్యక్షులైన డా॥ సి. ఆర్. రెడ్డిగారు నిన్న సాయంత్రం పచ్చయప్పకళాశాలలో విద్యార్థులసభలో మాట్లాడుచూ, బ్రిటను తన "సామ్రాజ్యము"ను నిలుపుకొనవలచుచో భారతదేశమునకు సమానహోదా నీయదగునని, భారతీయులు తమ దేశశ్రేయము పెంచుచో వివాదముల సమయజేసుకొని, దేశరక్షణనే ప్రధానలక్ష్యముగ నుంచుకొనవలెననియు చెప్పిరి. ప్రిన్సిపాల్ వి. తిరువెంకటస్వామిగారు అధ్యక్షత వహించిరి. ప్రిన్సిపాల్‌గారు తమకళాశాల పూర్వవిద్యార్థి యగు శ్రీ రెడ్డిగారికి స్వాగతమొసగినమిదట ఆయన యిట్లు ప్రసంగించిరి:—

భారతదేశము తర్కముతోనూ మీ మాంసముతోనూ విలంబనముతోనూ కాలముగడుపదగిన రోజులు పోయినది. మిన్నువిరిగి మీదపడుచున్నది. వెంటనే భారతీయులు తమ నిశ్చితార్థమును నిర్ణయించుకొనవలెను. ఏ కారణమువల్ల నేమి, భారతదేశమునందలి వివిధ పార్టీలవారు యుద్ధయత్నములందు తీవ్రముగ పాల్గొనుటలేదు. కాంగ్రెసు వాదులు, ఇతరులు తమ నిర్ణయములు చేసుకొని ఏణ్ణర్థము కావచ్చినది. వారందరు ఒకపరి వెనుకచూపుచూచి, వారివారి విధానముల మార్చుకొనవలసియున్నది. దేశమునందలి అన్నిపార్టీలవారు లీగు కాంగ్రెసు, శిక్కుల అకాలీదళము, హిందూమహాసభ, మా జస్టిసు పక్షము (నవ్వు) వారు కలసిరావలెను. జస్టిసుపక్ష మన్నందులకు మీరు నవ్వవచరము లేదు. ఎల్లకాలము ఒక్కడే పరిపరిపాలించడం.పదవులుందున్నవారు పదచ్యుతులైనవారిని ఎట్టి విధముగ చూచుచో వైఖరిని బట్టియే అంతర్యుద్ధములు, మొదలైనవి ఆధారపడియుండునని ఆరిస్టాటిల్ మహాశయుడు నుడివియుండెను.

ఒకనియంకుశ అధికారవర్గమును త్రోసిరాజని మరియొక నిరంకుశవర్గము శాసింపతత్ స్థానము నాక్రమించిన దానిని సమర్థించుటకు ఎంతవాద చమత్కృతిని, ఉపయోగించినను, ఎన్ని రాజ్యాంగముల నుల్లేఖింప ప్రయత్నించినను, దాని నెవ్వరూ హర్షింపజేయలేరు. ప్రజలను భ్రమింపజేయలేరు. ఏ అపజయమునుగాని నా స్వంతమని భావింపను. కాలవశమున ఒకపరి ప్రజాభిమానము మరుగుపడినంతమాత్రమున సత్యము ఒక ప్రక్కనుండి, మరియొక ప్రక్కకు తరలినదని భావించను. ఈ సందర్భమున భవభూతి కవివాక్కులు స్ఫురణకు వచ్చుచున్నవి. "ఆకాశము నిరవధికమైనది,కాలముఅనంతమైనది,మనము కనుమార్పులు చిరకాలము మనునవి కావు. అందువల్ల ధీమంతులు సంకుచితభావమును, మూఢాభిప్రాయములను సరకుగొనక, విశాలమును, ఉదారమును అయిన మనోభావమును కలిగి మంచిచెడ్డల నిర్ణయించుకొనుచో సత్యమునకు సన్నిహితులుగాగలరు." అది మీ నవ్వుకు సమాధానము. ఇంతకూ, ప్రస్తుతము అన్నికక్షులవారు కలసి, మెలసి, దేశశ్రేయమునకు కృషిచేయుటయే నా అభిలాష.

ఈపార్టీలవారందరు తమతమ విధానములను పునర్విమర్శచేయుటకు గల కారణములు మెండుగగలవు. ఇందుకు బహిర్నీతి, అంతర్నీతి రెండు ప్రధానములు. రెండునూ, విపరీతముగ, విషాదకరముగ మారిపోయినవి. వాటిఫలితము ప్రపంచమందలి దేశముల సుస్థిర సంకల్పముపై ఆధారపడియున్నది. మన కాంగ్రెసువాదులు రష్యాఏ పక్షపాతము గలిగియుండెడివారు. రష్యాపై జర్మనీ దాడి పెడలినది. అట్టియెడ రష్యాయెడ సానుభూతి గనపరచుకొందురు. కాంగ్రెసువాదులు రష్యారక్షణకు తోడ్పడవలెననియు, ఇంగ్లండు జర్మనీతో పోరుచున్నది గావున, మన మిత్రులైన రష్యావారిమిత్రులగు ఆంగ్లేయులను గూడా మిత్రులుగయెంచి యీ ఆపత్సమయమున బ్రిటను మిత్రమండలిలో మనముగూడా చేరవలసియున్నదనుచున్నారు. అమెరికా సంయుక్తరాష్ట్రీయులు కొందరు మిచుమిచు సంగ్రామమున చేరినట్లే యైనవచ్చును. అమెరికాచే బ్రిటనగనచ్చజెప్పించి, స్వరాజ్యమును పుచ్చుకొనుటకు ప్రయత్నించుచున్నాము. నీవుకోర్టుకు యెక్కినపుడు, తీర్పు నీపక్షము వచ్చునట్లు వాదించుకొనుభారము నీది. అమెరికా సహాయము చేయుచున్నతరి భారతదేశము బ్రిటనుకు సహాయము చేయుటలో మన వాదమును బలపరచుకొనునట్లు వాషింగ్టన్ కోర్టులో మనము వ్యవహరించవలసియుంది. ఇంతవరకు గోడపై పిల్లి వాటముగ కూర్చొనియున్న జపాను అగ్నిహోత్రమునం దురుకనున్నది. ఈ సంగ్రామానలము ప్రపంచమునంతను చుట్టుముట్టనున్నది. యింటికు ప్రతీదిశకు ప్రాచ్యదిశతోడనుచున్నది. మనపని - అడక్షత్రెరలోని వక్కవలె గాగలదు. స్పెయిన్ అంతర్యుద్ధములో కమ్యూనిస్టుపక్షమునకు వ్యతిరేకమైన ఫ్రాంకోపై యుద్ధము ప్రకటించమనియు, చైనా పక్షమున జపానుపై యుద్ధము ప్రకటించ మనియు బ్రిటిషు వారిని కోరినవారి ఆ సానుభూతి మాట వట్టి ప్రగల్భములయ్యా మేనా? ప్రపంచ మంతయు అభ్యవన్న స్థితియందున్నదనూ మన బుద్ధులకు హృదయములకు పట్టక పోవుట విచారకరము.

వైస్రాయి కార్యవర్గము

గత రెండేండ్లుగ ఎన్నియో మార్పులు జరుగుచున్నవి. పెద్ద పరిశ్రమల నెలకొల్పయత్నములు జరుగుచున్నవి. రసాయనములు ఎరువులు దినుమతులు శ్రద్ధ వహింపబడుచున్నవి. భారతీయ వైద్యులను, ఇండియన్ మెడికలు సర్వీసులో కమిషన్లు గైకొనమనుచున్నారు. వీనికితోడు రాజ్యాంగ సంబంధమైన మార్పులుగూడా జరిగినవి. మన నాయకులు సహాయనిరాకరణ మొనర్చుచున్నను మనకు గలుగవలసిన మేళ్ళు ఆగిపోలేదు. రాజప్రతినిధి తన కార్యవర్గమును విస్తరించెను (నవ్వు) నిజము. ఊరూట పనినపుడు మీరు తెలిపిన భావమును బట్టి, అది ఇంతకన్న ఆయన బాగుగ చేసియుండవలసినదని చెప్పకతప్పదు. అవి సాధ్యపడనపుడు అతను చేయునదేమియు లేదు. (నవ్వు) అసహనమానసుడవహించుటకన్న ఏదో చేయ ప్రయత్నించుటను అంతగ తీలివేయరాదు. పరీక్షలో పూర్తిగ తప్పిపోవుటకన్న, కొన్ని విషయములందైన నూ

(4 వ పేజీ చూడుడు)

★ వ్యాఖ్యలు-విమర్శలు ★

విశాఖపట్నంలో ఆంధ్రవాణోత్సవాలు విశ్వకళా పరిషత్ సంఘ యాజమాన్యమున జరుగుచున్నవి. అయిదవదినమున జరిగిన సభలో మాజీ పార్లమెంటరీ కార్యదర్శియగు శ్రీ నూగంటి బాపినీడుగారు "ఆంధ్రులు" అనే విషయాన్ని గూర్చి ఉపన్యసించారు. ఉపన్యాసంలో యీ క్రిందివిషయాలు వారు చెప్పారు.

* * *

(1) "ఆంధ్రులలో, ఉద్రేకము,ప్రోత్సాహము, ఉత్సాహము మొదలగు సద్గుణములు బహుళముగా ఉన్నవని వారి మానసిక తత్వమును పరిశీలించినచో స్పష్టపడగలదు."

* * *

(2) "మనలో గొప్ప ఉపన్యాసకులు, మహాకవులు, కళారాధకులు చాలామంది ఉన్నారు. వారిని శ్లాఘించి ప్రోత్సహించుటకు బదులుగా విమర్శించుటమన అలవాటు. ...మనలో ప్రోత్సాహంలేకపోవుట అటుండగా అసూయాద్వేషములు హెచ్చుగా ఉండుటచేత పైసుగుణాలేమీ ఔన్నత్యమును పొందడానికి అవకాశములు కనబడుటలేదు. ....."

* * *

(3) "సంగీతంలో త్యాగరాజస్వామి, సంస్కరణములో శ్రీ వీరేశలింగంపంతులుగారు, దేశసేవలో శ్రీనాగేశ్వరరావుగారు, ప్రకాశంగారు, పట్టాభిగారు, సాంబమూర్తిగారు, మున్నగు పేర్కొనదగినవారనేకులున్నారు. వారి త్యాగమునకు సర్వవిధముల ప్రశంసించి పూజింపకపోవుట అట్లుండగా, వారిని అర్హరీతినిసత్కరించుటకూడ మనలో కన్పడదు."

* * *

(4) "ఆంధ్రులలో సద్గుణము లధికంగా ఉన్నను, వారి పతనమునకు కారణములైన లోపములు కూడ కొన్నికలవు. వారిలో వ్యక్తిత్వము, ఐకమత్యము తక్కువ. ఆత్మస్తుతి, పరనింద విశేషము. తమలో ఉన్న గుణపరంపరనే స్తుతించి సత్కరించు అభిమానభావము మున్న."

* * *

ఆంధ్రదేశంలో శ్రీ నూగంటి బాపినీడుగారు సరిజనోద్ధరణకోసం దీక్షవహించి సేవచేస్తున్నారు. వారుచేస్తున్న సేవను ఆంధ్రులు మరచిపోలేరు. అదన్నీగాక, ఆంధ్రలోకముయొక్క పొగడ్తకోసంగాని, ముఖస్తోత్రాలకోసంగాని వారు యీ పరోపకారసేవ చెయ్యడం లేదని మా నమ్మకం. ఇతరుల పొగడ్తలకోసం సత్కార్యములను చెయ్యవలసినదిగా వారు లోకానికి బోధించరని కూడా మానమ్మకం. దేశసేవకులు కృషిని ప్రజలు గ్రహించలేకపోతే అది ప్రజల అజ్ఞానము. అజ్ఞానులయెడల ఆదరణభావం చూపడం దేశసేవకుల విధి అగ్రహించడం యుక్తంకాదు.

* * *

కాని, బాపినీడుగారు యీమాట ఎందుకు అన్నారో బోధపడడం లేదు:—

(2) "మనలో గొప్ప ఉపన్యాసకులు, మహాకవులు, కళారాధకులు చాలామంది వున్నారు వారిని శ్లాఘించి ప్రోత్సహించుటకుబదులుగా విమర్శించుటమనఅలవాటు."

ఆంధ్రదేశంలోని కళారాధకులను, దేశసేవకులను ఆంధ్రులు బాగా శ్లాఘించడం లేదని బాపినీడుగారు నిందారోపణచేసారు. అయితే, ఇది "మన అలవాటు" అనే మాటతో వాక్యం ముగించారు. బాపినీడుగారు కూడా ఆంధ్రులే. కనుక, వారు చెప్పిన అలవాటు వారికి కూడా వర్తిస్తున్నదనే భావంతోనే ఆమాట అన్నారేమో!

* * *

అయినా మనదేశంలో ఇప్పుడు దేశసేవకులలో రెండు తెగలవారు తయారైనారు. (1) జెయిల్లకు వెళ్లివచ్చిన దేశసేవకులు (2) జెయిల్లకు వెళ్లకుండా బయట ఉండి పనిచేస్తున్న దేశసేవకులు. జెయిలుకు వెళ్లివచ్చినవారు ఎక్కువ త్యాగంచేసి, ఎక్కువ కష్టంభరించి ఎక్కువ దేశసేవచేశారనే భావం స్థూలంగా ఆలోచించేవారికి కలుగుతుంది. రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీలలో ఉన్నవాళ్ళందరూ జెయిలుకు వెళ్లలేదు. నిజమే. కాని జెయిలుకు వెళ్లివచ్చిన ఏ ఆంధ్రుడయినా, తాను జెయిలునుండి రాగానే, జెయిలు బయటఉన్నదనే కారణంచేత తన రాష్ట్ర కాంగ్రెసు కమిటీ నిర్జీవంగా ఉన్నదా, ఇంకా బతికిఉన్నదా? అని శంకిస్తే ఎట్లా ఉంటుంది? జెయిలుబయటఉన్నవాళ్లు తక్కువ దేశసేవ చేస్తున్నారనేభావం జెయిలుకువెళ్లి వచ్చినవారికి కలిగితే, అది ఒకవిధమైన మతిభ్రమగాని మరొకటికాదు. జెయిలుకు వెళ్లనివారు జెయిలుకు వెళ్లినవారిని ఎక్కువ దేశసేవకులుగా పరిగణిస్తూ ఉండవలెననే భావం జెయిల్కు వెళ్లినవారిలో కొందరికి కలుగుతోంది.

* * *

కాని, యిటువంటి ఆత్మస్తుతి, పరనిందకు బాపినీడుగారు ఆమోదించరని మా నమ్మకం.

* * *

"ఆంధ్రులలో సద్గుణములే అధికంగా ఉన్న"వని శ్రీ బాపినీడుగారు అంగీకరించారు. (1) "ఆంధ్రులలో ఉద్రేకము, ప్రోత్సాహము, ఉత్సాహము మొదలగు సద్గుణములు బహుళంగా ఉన్నవని వారి మానసిక తత్వం పరిశీలించినచో స్పష్టపడగలదు" అని బాపినీడుగారు స్పష్టీకరించారు. కాని, (2) "మనలో ప్రోత్సాహం లేకపోవుట అటుండగా అసూయాద్వేషములు హెచ్చుగా ఉండుటచేత పైసుగుణాలేమీ ఔన్నత్యము పొందడానికి అవకాశం కనబడుటలేదు." అని బాపినీడుగారే అన్నారు. ఒకవాక్యంలో ప్రోత్సాహం ఉన్నదన్నారు ఇంకోవాక్యంలో ప్రోత్సాహం లేదన్నారు. రెండువాక్యాలు పరస్పర విరుద్ధంగా ఉన్నాయి.

* * *

(4) "ఆంధ్రుల పతనమునకు కారణములైన లోపములుకూడా కొన్నికలవు వారిలో వ్యక్తిత్వము, ఐకమత్యము తక్కువ", అని బాపినీడుగారు చెప్పినమాటలు నిజం. ఆంధ్రుల పతనానికి ప్రధానమైన కారణం ఆంధ్రులకు ప్రత్యేకమైన ఆంధ్రరాష్ట్రము లేకపోవడమేఅని అందరూ సిద్ధాంతీకరించియున్నారు. ఆంధ్రరాష్ట్రం వస్తేనేగాని ఆంధ్రవ్యక్తిత్వం ప్రకాశించదు. ఆంధ్రరాష్ట్రం లేకపోవడంచేత అరవవ్యక్తిత్వం క్రింద ఆంధ్రవ్యక్తిత్వం "దాసోహం" అని పడి ఉంటోంది. ఆంధ్రరాష్ట్రం సిద్ధించడానికి అరవనాయకులు ఆశీర్వదించవలసి వస్తోంది.

* * *

ఇంతకూ ఆంధ్రనాయకులలో ఐకమత్యం లేకపోవడంవల్లనే ఆంధ్రరాష్ట్రం ఇంతవరకూ రాలేదు. రాజ్యాంగచక్రం ఆంధ్రనాయకుల చేతికివచ్చిన తర్వాత కూడా ఆంధ్రరాష్ట్రానికి బ్రహ్మరథంపట్టి లాగలేకపోయినారు. రాయలసీమవారి దొరతనం, ఉత్తరసర్కారులవారి దొరతనం. ఐకమత్యం కుదిరితేనే, ఆంధ్రరాష్ట్రమేకాదు, ఆంధ్రమాత కూడా ప్రత్యక్షమౌతుంది. "ఆంధ్రులపతనమునకు కారణమైన యీ లోపమును" అందరూ గ్రహించకలసినదే. కనుక యీ లోపాన్ని రూపుమాపి ఆంధ్రరాష్ట్రాన్ని సాధించడంకోసం, "ఆత్మస్తుతి పరనిందలేకుండా, ఆంధ్రలోకముయొక్క పొగడ్తలతో నిమిత్తం లేకుండా, శ్రీ బాపినీడుగారు ఆంధ్రవ్యక్తిత్వంతో నిరంతర కృషిచేసి ఆంధ్రలోకానికి మార్గదర్శకులు కావాలి. ఆంధ్రుల లోపాలను సోగొట్టడానికి అదే అమోఘమైన సాధనోపాయం.

ఇండియా-బర్మా

(o)

ఒడంబడికల యాథార్థ్యం

ప్రధాని యు. సా. ప్రకటన

బర్మా భవిష్యత్తును గురించి ఆశలు

లండన్, అక్టోబరు 19:—

"నాకు సరిపడని దేదిన్నీ లేదు. నాకు బర్మా అంటే ప్రాణం"

అన్నారు గట్టిగా యిక్కడ యిప్పుడున్న బర్మాప్రధాని యు సా. గారు యునైటెడ్ ప్రెసు విలేఖరితో మాట్లాడుతూ. వారింకా యిట్లా చెప్పారు:—

భారతదేశం భారతీయుల విషయంలో యేర్పడ్డ అపోహలను తీసివేసి అపార్థాల తొలగించటానికి అవకాశం కలిగినందుకు సంతోషంగా ఉంది.

ఇండో-బర్మా ఒడంబడిక

ముందు ఇండియా-బర్మా వర్తకపు టొడంబడిక చాలా ముఖ్యమైందనుకొని వెంటనే దాన్ని పరిష్కారంచేయ మొదలుపెట్టాము. యీ సందర్భంలో ఒక్క విషయం జ్ఞాపకముంచుకోవాలి. వర్తకంవిషయంలో శాసనం చేయటంలో బాధ్యత అంతా బర్మాప్రభుత్వందే. గవర్నరును సంప్రతించనవసరం లేదు. ఆయన యీవిషయంలో యేమీ జోక్యం కలుగజేసుకోలేదు. నేను యీ వర్తకం ఒడంబడిక్కు బిల్లును చేయడంలో భారత ప్రభుత్వంతో మంచిగా సంప్రదించి చేసాను. వారు బర్మాతో ఇండియావర్తకం విషయములో న్యాయం జరుగుతూనే ఉంటుందని, బర్మాలోని భారతీయ వర్తకుల యోగక్షేమాలకు భంగం ఉండదని తృప్తిచెందారు.

నాకే భారతదేశంవిషయంలో ప్రతికూల భావమే ఉంటే యీ ఒడంబడిక పదరకుండేటట్లే చానేవాడిని."

వలస ఒడంబడిక

యు.సా. గారంతట బర్మాకు ఇండియానుంచి వలసవచ్చిన వారివిషయమై ఒడంబడిక యేవిధంగా రాయబారాల మీద పడిందో వివరించారు. ఈవిషయంలో బిల్లును ప్రవేశపెట్టితే గవర్నరుగారు అవసరమనితోస్తే తన ప్రత్యేకాధికారాలను వినియోగించవచ్చు. కాని అట్లా అవసరం లేకుండా యీ విషయంలో సర్ గిరిజాశంకర బాజపాయిగారితో ఒడంబడికను రాయబారాల మీద కుదుర్చుకున్నారు. యు. సా. గారింకా యిట్లా చెప్పారు.

"సర్ గిరిజాశంకరుగారు పెట్టిన భారతీయుల పక్షాన రాయబారాలు జరపగల సమర్థుడింకొకరుండరని నా మాట గట్టిగా నమ్మండి. ఆయన భారతమిత్రుడు. చాల తెలివితేటలతో రాయబారాలు జరపగలవాడు.ఆయన యీ ఒడంబడిక న్యాయంగా లేకపోయినా, బర్మాలోని భారతీయుల హక్కులకురక్షణ యేర్పడనన్నా ఈ ఒడంబడికమీద సంతకం చేసిఉండేవారుకారు."

బర్మాప్రధాని యింకా యిట్లా చెప్పారు.

"ఈ రెండుసంగతులు యెందుకు చెపుతున్నానంటే వీటిలో నేనావిధంగా ఉండతలుచుకుంటే భారతదేశానికి ప్రతికూలంగా ఉండే విధానాన్నిఅనుసరించగలను.అందుచేత భారతపత్రికలు నా విషయములో చేసిన విమర్శనుఈదేశంలోగూడా కొందరు దానిని అంగీకరించే వారున్నారు గాబట్టి అందుకు ఆధారాలు యేమిన్నీ లేవని చెపుతున్నాను.

బర్మా భవిష్యత్తు

యు. సా. గారు యిక్కడ బ్రిటిషు మంత్రులతో యిష్టాగోష్టి చర్చలను జరుపుతున్నారు. వాటి విశేషాలు యేమీ చెప్పకపోయినా, యుద్ధానంతరం నిర్ణీత కాలములో బర్మా అధినివేశ స్వాతంత్ర్యాన్ని పొందుతుంది అని బ్రిటిషు ప్రభుత్వము చేత అనిపించే ప్రయత్నాలు చేస్తున్నట్లుగా తెలుస్తుంది.

వారప్పుడే చర్చిలుగారిని కలుసుకున్నారు. లార్డు క్రిప్సీలు ఆట్లీగారితో దీర్ఘంగా మాట్లాడారు.

యు. సా. గారు అమెరికా మీదుగా బర్మాకు బడ్జెటు సెషను నాటికి రాదలచిరి. వారు కెనడా, అమెరికా సంయుక్త రాష్ట్రములు, న్యూజీలాండు, ఆస్ట్రేలియా దేశాలను వచ్చే నాలుగు నెలలలో పోయి చూడవచ్చు.

ప్రెసిడెంటు రూజువెల్టు

హైడ్‌పార్కు-న్యూయార్కు, అక్టోబరు 21:—

ప్రెసిడెంటు యూజీనియా వుల్ట్సు, హరిసోప్కిన్సు, వార్వే రాకుమారి మార్తాగారలతో కలసి వాషింగ్టను బయలుదేరి వెళ్లెను.

మాస్కోవద్ద ఒత్తిడి ఎక్కువగానే ఉన్నది

రెండుగ్రామాలను రష్యనులు తిరిగి పట్టుకొనిరి

వ్యాజమావద్ద చుట్టివేయబడిన రష్యనుసేనలు తప్పించుకొన్నవి

లెనిన్‌గ్రాదువద్ద ఒకగ్రామమును రష్యనులు పట్టుకొనిరి

లండను, అక్టోబర్ 20:—

సోవియటు నడిరాత్రిప్రకటన ఇట్లు తెలిసినది:— "మోజెయిస్కు, మలయారస్లావెట్టు టాగనరోగునై పులందు యుద్ధం మొండిగా జరిగినది. పడమటివైపున జర్మనుటాంకులు పెద్దదళములుగాబయలుదేరి పదేపదే మాస్థానములపై దాడిజరిపినవి. కాని మొండిగా పోరాడి వాటిని తిరుగగొట్టితిమి. అక్టోబరు 19 న 23 జర్మనువిమానములు నాశనమొనర్పబడెను. 7 సోవియటువిమానములు నష్టమైనవి."

సోవియటు మిట్టమధ్యాహ్న ప్రకటన యిట్లు తెలిపినది:— "అక్టోబరు 19 రాత్రి మాసేనలు యావస్తురంగమున శత్రువుతో పోరాడుచునే యుండెను. మోజెయిస్కు, మలయారస్లావెట్టు వేపులయుద్ధం మరీ ఘోరంగా నుండెను."

మాస్కోవద్ద విషమస్థితి గడచిపోలేదు

లండను, అక్టోబరు 20:—

జర్మనులు ముందుకు సాగలేదనే అర్థంతో మాస్కోపై జర్మనుదాడి మందగించినదని యనవచ్చును కాని, దాడి తీవ్రత ఎంత మాత్రం తగ్గలేదు అని ఇక్కడి అధికారబృందముల అభిప్రాయం. ప్రస్తుతపాటు వ్యర్థమై చప్పబడుచున్నదని చెప్పసాధ్యముకాదు కాని విషమస్థితి ఇంకాగడచిపోలేదనే అభిప్రాయం తేలుపుతున్నారు. రష్యనులు ఓరెలునుండి కాలినిన్‌వరకు యావత్తు మధ్యరంగమున మొండిగా ప్రతిఘటిస్తున్నారు. కాలినిన్‌వద్ద బలులు దాడులు జరుపుచున్నారు. వాతావరణస్థితి బాగులేదు రస్తాలు పాడయినవి. దక్షిణమున టాగనరోగును పట్టుకొన్నామని జర్మనులు చెప్పినమాట లండనులో ధృవపడిలేదు, కాని అది నిజమైతే, రాష్ట్రపుకు ఉపద్రవమేర్పడిన దనుట నిశ్చయము. ఉత్తర రంగమున లెనిన్‌గ్రాదుపై జర్మనులు కొత్తపోటు తీసినట్లు కనిపించుటలేదు.

పొగాస్టీని రష్యనులు తిరిగి పట్టుకొనుట

లెనిన్‌గ్రాదు దగ్గరగ్రామము, రైలుస్టేషను అయిన పొగాస్టీని రష్యనులు తిరిగి పట్టుకొనినని రెడ్‌స్టార్ పత్రిక ప్రచురించినవార్తను మాస్కో రేడియో ప్రసారించినది. సురక్షిత స్థానములందుండిన జర్మనులతో భీకరముగా పోరాడినమీదట పట్టుకొనబడెను. పటాలం నాయకునితో సహా అనేకమంది జర్మనులు హతులైరి. జర్మనులకు అపారసామగ్రి నష్టమై, శిథిలమైన లారీలు, మోటారు సైకిళ్లు జైసికిళ్లు ఇతర సైనికపరికరములు రస్తాలలో కుప్పలుగ పడియుండెను. గ్రామములోని ఉన్నిబట్టల నన్నిటినీ, ఆడవాళ్ళ శాల్వలను కూడ, జర్మనులు ఎత్తుకొనిపోయిరని గ్రామస్థులు ఎర్రసైనికులతో చెప్పిరి. సోవియటు దాడిలో ఒకనాడు 11 జర్మను విమానములు, 45 లారీలు, విమానఘ్న శతఘ్నులు నాశనమొనర్పబడినవి. రెండు సోవియటు డైవు బాంబర్లు జర్మనుకాల్బలములకు అపారనష్టం కలిగించబడెను.

వ్యాజమారంగసేనలు తప్పించుకొనుట

మాస్కో, అక్టోబరు 20:—

వ్యాజమాప్రాంతమున జర్మనులచే చుట్టివేయబడిన సోవియటు సేనలు కఠిక ప్రదేశమునసడచుచూ, 12 దినములు యుద్ధముచేసిన మీదట, జర్మను వలయమునుండి తప్పించుకొని పెద్దసైన్యముతో చేరగలిగినవి. ఇప్పుడు ప్రధానరంగమున నున్నవి, అని, ప్రవ్దా పత్రికయొక్క మాస్కో రంగ విశేషజ్ఞులు తెలుపుచున్నాడు. వ్యాజమాదగ్గర మనసేనలను చుట్టివేసి రూపుమాపితిమని జర్మనులు అరచి కేకలువేసి ప్రపంచానికి చెప్పినారు. కాని ఆ మనసేనలు తప్పించుకొని వచ్చినవి. చాలామంది నాజీలను రూపుమాపినవి. మళ్ళీ, ప్రపంచమంతా మెచ్చుకొనుచున్న సాహసముతో యుద్ధం చేయుచున్నవి." అని అతడు తెలిపెను. ఈ సేనలు మంచు, వర్షము కురియుచుండగా, నదులు, బురదనేలలు, అడవులుదాటి నడచినవి.

జర్మను నష్టము 40 లక్షలు

తూర్పురంగమున జర్మనులకు హతశేషుల ద్వారా 40 లక్షల సేన నష్టమైనదని ఆ విభాగపు అంచనా చేయుచున్నాడు.

మాస్కో నగరరక్షణనిర్మాణము

ఇదిట్లుండె, మాస్కోచుట్టు ఊళ్ళు దుర్గముల వలయము నిర్మించుటకు పగలు రాత్రి పనిజరగుచున్నది. వేలకొలదిపౌరులు ఊళ్ళు కవచదుర్గములు, శతఘ్ని, మరఫిరంగి స్థావరములను జట్లుజట్లుగా పనిచేయుచూ నిర్మించుచున్నారు. తమ జన్మంలో ఎన్నడూ పార చేతబట్టరానివారుసహా కార్మికులవలెనే శత్రువును మాస్కో లోపలికి రానీయకూడదను ఒక్కటే లక్ష్యముతో పనిచేయుచున్నారు.

ఒత్తిడి ఎక్కువగుటవల్ల చిక్కులు

లండను, అక్టోబరు 20:—

"మధ్యభాగమున, జర్మనులు ఎంత నష్టపడుతున్నా, ఒత్తిడి ఎక్కువచేసిరి. ఇది మాస్కోనగర రక్షణకు చిక్కుకలిగించుచున్నది. కాని ఈ భాగమును రక్షించుచున్న రష్యనుసేనలు శత్రువును అడ్డుకూ, మాస్కోపైకిదడవనీయకుండా ఆపుతున్నవి, అని మాస్కోరేడియో సోమవారం ఉదయం తెలిపెను.

రెండు గ్రామాలు తిరిగి పట్టుకొనుట

వార్తాప్రసారకుడు ఇట్లు కూడ తెలిపెను." బలిష్ఠమైన సేనను బాణవ్యూహముగా దూకించి, శత్రువు మారక్షణలోనికి చొరగలిగి, రెండుగ్రామాలను పట్టుకొనెను. మన శీఘ్రగామిదళములు బరులుదాడులు జరిపి, ఆ రెండు గ్రామాలను తిరిగి పట్టుకొనెను. ఈ భాగమున యుద్ధం దారుణంగా జరుగుచున్నది."

ఓరెలు జిల్లాలో

ఆదివారంఉదయం ఓరెలుజిల్లాలో అనేక భాగములందు జర్మనులు మళ్లీ దాడులు ప్రారంభించిరి. కాని వారి ప్రతియత్నాన్ని రష్యనులు భగ్నమొనర్చుటే గాక, తిరుగుదాడులు జరిపి, అమితనష్టములు కలిగించిరి. వేసవన ఈప్రాంతమున నదిని దాటడానికి జర్మనులు యత్నించిరి. జర్మనుసేనలున్న పడవలు నదిమధ్యకుచేరునంతవరకు రష్యనులు ఊరకుండి ఆతర్వాత మరఫిరంగులు తీవ్రంగా ప్రయోగించిరి. అనేకపడవలు నాశనమైనవి. తక్కినవి వడిగా పారిపోయినవి.

రష్యాక్రొత్త రాజధాని

వాల్గానదిమీద క్యూబిషేవు

న్యూయార్కు, అక్టోబరు 20:—

మాస్కోకు ఆగ్నేయంగా 550 మైళ్ల దూరమునున్న క్యూబిషేవులో రష్యన్ ప్రభుత్వము స్థాపించబడినది, అని ఇప్పుడు క్యూబిషేవులోనున్న "నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషను"యొక్క మాస్కో విలేఖరి తెలిపెను.

ఈ కొత్త రాజధానినగరమైన క్యూబిషేవుకు పూర్వం సమారా అని పేరు. ఇది వాల్గానది ముఖ్యరేవులలో ఒకటి. కొత్తగా పెట్రోలుఉత్పత్తిచేసే రెండవ బాకూఅనబడే జిల్లాలోనున్నది. అక్కడ 1939లో దినానికి 6 వేల టన్నుల నూనె తయారగుచుండెను. క్యూబిషేవుకు కాస్పియన్ సముద్రముతో ఎంబావద్ద సంబంధం కలగజేసే నూనెగొట్టము నిర్మించుటగురించి 1930లోనే ఆలోచించబడినది. క్యూబిషేవు మాస్కోనుండి ఓరెన్‌బర్గు వెళ్లు రైలుమార్గమున నున్నది.

మలయారోస్లావెట్టు

నెపోలియన్ సేనలు నాశనమైనస్థలము

మాస్కోకు నైఋతిపైపున 70 మైళ్లలోనున్న మలయారోస్లావెట్టు వద్ద రష్యన్ స్థావరముల రెండు ప్రక్కల దాటిపోవడానికి జర్మనులు ప్రయత్నించిరని మాస్కో రేడియో సోమవారంనాడు ఉదయం తెలిపినది. కాని జర్మనులకు దిట్టమైన ప్రతిఘటన అడ్డుతగిలినది ముందుకు సాగలేకపోయిరి.

ఇప్పుడు రష్యనులు జర్మనులను ఎదిరించుచున్న ఈచిన్న పట్టణమువద్దనే పూర్వము మాస్కోవదలి వెళ్లుచుండిన నెపోలియను సేనలు నాశనమైనదని విస్కీ వార్తాసంఘము జ్ఞాపకం చేస్తున్నది, 1812 సం॥ అక్టోబరు 24 వతేదీన నెపోలియనుసేనలు శిథిలమైనమాస్కోనుండి వెనకకు బయలుదేరినవి. మలయారోస్లావెట్టువద్ద వాటిని రష్యనులు ఎదిరించిరి. ఆ తర్వాత జరిగిన యుద్ధంలో అలసిపోయిన నెపోలియను సేనలు చిందర వందర్లై పోయినవి. ఆ రస్తావదలి, ఆ సేనలు మాస్కోపైకి నడుచుచుండినప్పుడు నాశన మొనర్పబడిన స్మారకాలెన్నో రస్తా బట్టలవలని వచ్చెను.

మర్మాన్‌స్కువద్ద శత్రునష్టము

మాస్కో, అక్టోబరు 20:—

మర్మాన్‌స్కువద్ద యుద్ధమునందు శత్రువుకు 2000 మంది అధికారులు సైనికులు నష్టమైనదని ప్రవ్దా విశేషజ్ఞులు తెలుపుచున్నారు. మర్మాన్‌స్కులో చాలానష్టం కలిగించబడినదని జర్మనులు చెప్పుచున్నారుగాని యథార్థంలో ఒక్క డిపార్టుమెంటుస్టోరు, రెండుపిల్లల ఆస్పత్రులు, ఒక స్టేడియం, అనేకకర్ర యిళ్లకు మాత్రమే నష్టముకలిగెను.

శత్రువు మర్మాన్‌స్కువద్ద ఇప్పుడు మరల ఒక్కటే లక్ష్యముతో పనిచేయుచున్నారు.

మాస్కో రక్షణ

రష్యను విజయ దీక్ష

యుద్ధం దీర్ఘకాలం జరుగునా?

యుద్ధక్రమ విమర్శ

లండన్, అక్టోబరు 20:—

అనలిస్టు రష్యాయుద్ధక్రమంగురించి ఇట్లు వ్యాఖ్యజేయుచున్నాడు:—

గాలి ఎటుతిరిగేది గడ్డిపోచలు తెలుపుతవి. వరసగా రెండుదినాలనుండి జర్మను హాయికమాండు ప్రకటనలో మొదట దక్షిణరంగమున యుద్ధచర్యలు ప్రస్తావింపబడుచున్నవి. మాటసామెతేకు, మధ్యరంగమున నర్యలు అనుకొన్నరీతిగ జరుగుచున్నవని అంటూన్నారు. దక్షిణదండయాత్రకు ప్రాముఖ్యం ఇవ్వడం వల్ల అదే ప్రధానరంగమని భావించవలెనని జర్మనుల కోరికయైనట్లున్నదని స్పష్టమగుచున్నది. మార్షలు టిమొషెంకోసేనలను నాశనంచేసినామని ఇంతకుముందు చెప్పియున్నందున ఇప్పుడు మధ్యరంగమున పూర్వంవలెనే మొండిగా రష్యనులు ప్రతిఘటిస్తున్నారని ఒప్పుకోడానికి జర్మనులకు మొగంచెల్లదు. ఈమాటంటే, ఆరంగమున యుద్ధం తికమకగా ప్రమాదకరంగా ఉన్నదని కాదు. మాస్కోను పట్టుకొనలేకపోవచ్చును. కాబట్టి అందుకు జర్మను హైకమాండువారు ప్రజాభిప్రాయమును సిద్ధపరచుచున్నారన్నమాట. పట్టణములు తమ లక్ష్యములుగావు. సోవియటు సేనల పరాజయంవల్ల పట్టణములు వశము అయితే కావచ్చును, అని జర్మను సైనిక ప్రతినిధులు చెప్పుచునే యున్నారు. అసలు స్థితిని మభ్యపెట్టి జర్మనులు ఈవిధంగా చెప్పుచుండగా, మాస్కో ప్రకటనలు పట్టుదల, ధైర్యము, ఉత్సాహము కనబరచుచున్నవి. కాలినిన్‌నుండి ఓరెలువరకు జరుగుచున్న యుద్ధప్రాంతములో రష్యనులు అనేకచోట్ల బదులు దాడులు జరుపుచున్నారు. ఈ దాడులు కేవలం స్థానికములైనవే, పెద్దబదులుపోటు కావని అంగీకరించినా, రష్యనులు ముందు విజృంభించుటవల్ల, జర్మనుదాడి ఉగ్రస్థితి గడచినదని అనుకొనవలసియున్నది. రాకపోకల దూరము విస్తారంగానున్న జర్మనులు తమ సంపత్తిని చాలా నేర్పుగా వినియోగించుకొనుచున్నారు. కాబట్టి, అందు గురించి జోస్యం చెప్పడానికి వీలులేదు. అయినా, వాతావరణస్థితి చెడుటవల్ల వారి రవాణా చిక్కులు ఎక్కువ కాగలవు. ప్రస్తుత యుద్ధంలో పెట్రోలు, మందుగుండుసామగ్రి అపారంగా ఖర్చు అవుతవి. అందువల్ల, మూడువారాల తీవ్రమైన దండయాత్ర జరిపిన మీదట, జర్మనులకుకూడ తగినంత సరఫరాలను చేర్చడం కష్టంగానుండగలదు. పైగా సేనలకు ఆహారము చేర్చుట గాయపడినవారిని వెనకకు పంపుట అను సమస్యలున్నవి. రష్యనులకు అటుగాక వారి మూలస్థానము సమీపంలోనున్నది. సహాయ సేనలువచ్చుచున్నవి. కాలము, వాతావరణమువారికి అనుకూలంగానున్నది. అందువల్ల. మాస్కోపై జర్మను పోటు యొక్క ఉపద్రవము కొంచె పరచి చెప్పదలచకపోయినను, ఈ సూచనవల్ల కొంత ఓదార్పు పొందవచ్చును.

డాన్, కాకసస వైపునకు జర్మను గమనము

లండను, అక్టోబరు 20:—

"డాన్‌బేసిన్‌కు మన నిరంతర పురోగమనము"ను గురించియే పెద్ద శీర్షికలతో ప్రకటించవలెనని అన్ని జర్మను పత్రికలు ఆజ్ఞాపింపబడినవి. డాన్, కాకసస తైలభూములపైపునకు జర్మనులు తమ విజృంభణను తీవ్రంగా సాగిస్తున్నట్లు కొన్నిదినాలుగా స్పష్టమగుచున్నది. ఈభాగమున రాష్ట్రపు జర్మనుల ఇప్పటి లక్ష్యము. రష్యను రక్షణలపై జర్మనులు, ఇటాలియనులు జరిపిన ఉద్ధృతమైనదాడులను తిరుగగొట్టిన వివరములను మాస్కో రేడియో తెలిపినది. ఈ రంగమున యుద్ధచర్యల గురించి వివరించుచూ జర్మను రేడియో మొదటిసారి వాతావరణ స్థితి బాగులేదని అంగీకరించినది. మంచు, బాగ, వానవల్ల సైన్యానికి, వస్తువులు చాలా నష్టమగుచున్నవని ఒప్పుకొన్నది.

యుద్ధం దీర్ఘకాలం జరుగును

తూర్పు దండయాత్ర త్వరలో ముగియునని ఆశపెట్టుకొనగూడదని జర్మనీ, ఇటలీ ప్రజలకు ఆదేశపత్రికలు హెచ్చరిక జేసినవి. ఇప్పటి దండయాత్ర జయప్రదంగా ముగిసినా ఆఖరు సమస్య పరిష్కారమయ్యేలోపున ఇంకా దారుణమైన పోరాటము లుండగలవు. అందువల్ల, ప్రజలు ఆత్యాశాపూరితంగా నుండకూడదు. బ్రిటిషు, అమెరికను పారిశ్రామికయంత్ర సామర్థ్యములు గురించి జాగ్రత్తగ నుండవలెను, అని జర్మను, ఇటాలియను ప్రజలకు హెచ్చరిక చేయబడెను.

రష్యను విజయ దీక్ష

"ముందు వారాలలో యుద్ధక్షేత్రమునందు ఏమి జరిగినను, మన సమష్టి శత్రువుపై అంత్య, పరిపూర్ణ జయము సాధించేవరకు సోవియటు రష్యా యుద్ధము చేయుచునే యుండును. అంత విజయము మనకే. తప్పక కలుగును," అని రష్యానుండి తిరిగి వచ్చిన బెర్నన్ బార్టులెట్‌గారి గౌరవార్థము ఇచ్చిన విందులో ఉపన్యసించుచూ లండనులో రష్యా రాయబార సలహాదారుడైన నావికోవు చెప్పెను. "ఎర్రసైన్యమును సోవియటు యూనియనును నాశనం చేసినట్లు ఎన్నిమార్లు హిట్లరు, గోబెల్స్ చెప్పినా పరవా లేదు. అంత్య విజయం మాత్రం ఆంగ్లో-సోవియటు బృందమునకే కలుగును, అని అతడు చెప్పెను. సమష్టి శత్రువుపై ప్రాణాలకు తెగించి పోరాడుచుండుటయే రష్యాకు, బ్రిటనుకు గొప్ప సంబంధము, అని బెర్నన్ బార్టులెట్ తెలిపెను.

రష్యాకు టాంకులు విమానములు

"మనకు సహాయంగా ఇంగ్లాండు, అమెరికానుండి టాంకులు, విమానములు వచ్చుచున్నవి" అని మాస్కోపౌరులను ఇవాళ రేడియోలో ప్రబోధించుచూ మాస్కో హోంగార్డు పదవ పటాలంయొక్క మిలిటరీ కమిసారు బోరిస్ ఆబ్రమావిచ్ బాష్వేవు చెప్పెను. "మన విశాలదేశంయొక్క అన్ని మూలలనుండి సహాయసేనలు వచ్చుచున్నవి. మన పట్టుదల, మన విస్తారసంపత్తి కలిసి, ఫాసిస్టునీచులను మాస్కోసమీపమునన లిపివేయగలవు. నా సేనల స్థైర్యం, దేశభక్తి నాకు తెలుసు. మేము తోణకము. మాస్కోను పోగొట్టము." అని అతడు చెప్పెను.

ఇంటింటి రక్షణ

మాస్కో, అక్టోబరు 20:—

మాస్కో పౌరులందరు సేనగా ఏర్పడి, అవసరమైతే వీధివీధిని, ఇంటింటిని రక్షించవలెను. అని ప్రవ్దాపత్రిక వ్రాసిన సంపాదకీయమును మాస్కో రేడియో ప్రసారించినది. స్టాలిన్ చేసిన ముట్టడికట్టడిలోని చర్యలు మాస్కో రక్షణకు అతిముఖ్యమైనవి. శత్రు టాంకులను ఎట్లు ఎదుర్కొనవలెనో తెలిపి, దుర్గములను త్వరగా నిర్మించవలెను. తుపాకిచేతబట్టగల ప్రతివాడు శత్రువును అడ్డగించవలెను, ప్రతి యిల్లు దుర్గం కావలెను గూఢచారులు, శత్రువీజెట్లను తక్షణమే కాల్చివేయవలెను. అని ప్రవ్దా హెచ్చరించినది.

కెర్చ్‌నియుద్ధనావపై దాడి

కార్డెల్‌హుల్లు తీవ్రఖండనము

బందిపోటు దొంగలకు అనమ్మతి పత్రములు పంపబడవు

వాషింగ్టన్, అక్టోబరు 20:—

కెర్చ్ అను యుద్ధనావను టార్పెడో చేసినందుకు జర్మనీకి అసమ్మతి తెలుపబడునాయని యడుగగా యిట్టి అసమ్మతి పత్రములు సాధారణముగా అంతర్జాతీయ బందిపోటుగుంపుకు పంపబడవని కార్డెల్‌హుల్లుగారు ప్రకటించిరి. సముద్రాధిపత్యమును, ఖండాధిపత్యమును సంపాదించుటకు హిట్లరు చేయుచున్న పనులలో నిదియొకటియని కార్డెల్‌హుల్లుగారు చెప్పిరి. భయపెట్టి తక్కిన దేశములనారి నందరినిసముద్రములనుండి వెడలగొట్టుట హిట్లరు పద్ధతియనియు, ఈ పద్ధతి విజయప్రదమగుచో అప్పుడు యితర దేశములు ప్రపంచములోనే లేకుండ బోవలెనని హిట్లరు యిచ్ఛగించునని యు ఆయన చెప్పెను.

కెర్చ్‌ని ముంచినది జర్మను జలాంతర్గామియే ననియు, దానిలోనివారు 10 మంది గాయపడిరి, 11 మంది కనుబడుటలేదని నౌకా శాఖవారు ప్రకటన గావించిన మీదట హుల్లుగారు ఈ విధముగా చెప్పిరి.

ఉద్ధృతమైనదాడులను తిరుగగొట్టిన వివరములను మాస్కో రేడియో తెలిపినది. ఈ రంగమున యుద్ధచర్యల గురించి వివరించుచూ జర్మను రేడియో మొదటిసారి వాతావరణ స్థితి బాగులేదని అంగీకరించినది. మంచు, బాగ, వానవల్ల సైన్యానికి, వస్తువులు చాలా నష్టమగుచున్నవని ఒప్పుకొన్నది.

భవిష్యత్ ప్రపంచశాంతి

సముద్ర, విమానబలముపై నాధారపడి యుండును

క్రొత్త విమానవాహకనావను పంపుసమయమున ప్రకటనము

నార్‌ఫోకు వర్జినియా, అక్టోబరు 21:—

సముద్రబలము, విమానబలము రెండునున్నప్పుడే భవిష్యత్ ప్రపంచశాంతి సాధ్యమగును అని కొత్త విమానవాహకనావను పనిలో నియోగించు ఉత్సవసందర్భమునసౌకాశాఖామంత్రి ప్రకటించెను. ఈ నావపేరు 'హార్నెట్' ఆయన యిట్లు చెప్పెను:—

సప్తసముద్రములలో మన మెచ్చటికి బోయినను, మనశక్తి మానవస్వాతంత్ర్యమునకై వినియోగింపబడునని మనమిచ్చిన గారంటీలో ఈ ఉత్సవమంతర్భాగమై యున్నది. సముద్రములో అమెరికా డిస్ట్రాయరునందు 11 మంది తమప్రాణములను బలిదానమిచ్చినసమయమున ఈ ఉత్సవము జరుగుచున్నది. ఈ 11 మంది మానవ స్వాతంత్ర్యమునకై తమప్రాణముల నర్పించిరి. మనవారిట్టి త్యాగముచేసినందువలననే మనదేశ మీ ఉన్నతస్థితికివచ్చియున్నది. ఈ దేశప్రజలు, ప్రపంచప్రజలును మానవస్వాతంత్ర్య జ్యోతిని వెలిగించుటకై కెర్చ్‌లోని ఈ 11 మంది తమ జీవితములను స్వచ్ఛికముగా బలిదాన మొసంగిరి."

అమెరికానావలలో ఆయుధములమర్చు బిల్లు

రహస్యవిచారణ జరుగును

తాటస్థ్యశాసనసవరణకై ప్రయత్నములు

వాషింగ్టన్, అక్టోబరు 20:—

సెనేటు విదేశాంగ వ్యవహారకమిటీలో 12-9 వొట్లచే నిర్ణయము గావింపబడినందుకు ఫలితముగా నావలలో ఆయుధములమర్చు బిల్లు రహస్యముగా విచారింపబడును. విచారణ రేపు ప్రారంభమై శుక్రవారము పూర్తియగును.

తాటస్థ్య శాసనమును సవరింపవలెనని సెనేటరుగర్నీ, సెనేటరుబ్రిడ్జీసు మొదట కోరిరి. వీరు వెండల్‌విల్కీగారితో సంప్రదించియే యిట్టి ప్రయత్నమునకు పూనుకొనిరి. అరకొరగా పనిచేయుటకూడదని వీరు చెప్పిరి. తరువాత న్యూట్రాలిటీ ఆక్టును సవరించుప్రతిపాదనము సెనేటర్ గర్నీ, బ్రిడ్జెస్, ఆస్టిన్‌గారలచే యథాక్రమముగా ఉపసంఘమునందు ప్రతిపాదింపబడెను.

అమెరికాలో జర్మను ప్రచారము

(88)

విభేదములన్నిటికిని కారణము

డెమాక్రాటిక్ పార్టి నాయకుని ప్రకటన

వాషింగ్టన్, అక్టోబరు 21—

అమెరికాలోగల విభేదములు జర్మను ప్రచారమువలన కలిగినవి. అమెరికానాజీలు జాతిద్వేషమును పురికొల్పుచున్నారు. యజమానులకును, కార్మికులకును పరస్పర ద్వేషము కలిగించుచున్నారు. మనము వారి వలలో పడితిమి. అని డెమాక్రాటిక్ పార్టి సమావేశ కర్త సెనేటర్ హుల్లుగారు నేటి రాత్రి (సోమవారము) రేడియో ఉపన్యాసములో చెప్పిరి. "మన కుబుళులపైని, కుబురులు చెప్పుచు టిమి. మన దేశాభిప్రాయమును ప్రకటించుటతోనే చాల విలువయైనకాలము వృథాయయ్యెను. అమెరికాలో ప్రతి నాయకుడు యేదో అభిప్రాయము ప్రకటించుచుండిరి. యజమానులను- కార్మికులను తమ బాధ్యతలను నిర్వహింపకపోయిరి అని సెనేటర్ హుల్లుగారనిరి.

అమెరికాలో రాగివినియోగము

ఇండ్ల నిర్మాణమునకు నిషేధింపబడుట

వాషింగ్టన్, అక్టోబరు 21:—

దేశరక్షణకు సంబంధింపని గృహనిర్మాణ కార్యములకు రాగినాడారాదని ప్రభుత్వము వారు ఉత్తరువు గావించిరి. విద్యుచ్ఛక్తి తీగెలకు మాత్రము రాగితీగెనా వచ్చును. గృహములకు సాధారణముగా కావలసిన 100 వస్తువులలో రాగి వాడరాదని నిషేధింపబడినది.

రష్యాకు అమెరికాఅప్పు

(1)

అతిశీఘ్రముగా రష్యాకు సహాయము

మంగళవారము ప్రెసిడెంటు రూజువెల్టు ప్రకటన

పత్రికాప్రతినిధులతో ఆవరిల్ హారిమెన్ సంభాషణ

వైట్ పౌర్కు న్యూయార్కు, అక్టోబరు 21:

"రష్యావారి ప్రతిఘటన విషయమై తనకు చాల విశ్వాసమున్నదని ఆవరిల్ హారిమెనుగారు ప్రెసిడెంటు రూజువెల్టుగారికి నివేదించిరి" అని ప్రెసిడెంటు రూజువెల్టు, హారీహాప్కిన్సుగారలతో దాదాపు మూడు గంటలసేపు సంభాషించి విమానముపై వాషింగ్టను వెళ్లుసమయమున హారిమెనుగారు పత్రికావిలేఖరులతో చెప్పిరి. రేపు (మంగళవారము) హారిమెన్‌గారు ప్రెసిడెంటుతో మరల వాషింగ్టనులో మాట్లాడును. పెద్ద ప్రభుత్వాధికారులతోగూడ ఆయన మాట్లాడును.

హారిమెన్‌గారు ప్రకటన గావించిన తరువాత రష్యాకు అతిశీఘ్రముగా సహాయము చేయుటకు ఉత్తరువులు సోమవారమునాడు జారీ చేయబడునట్లు కనబడెను. మంగళవారమునాడు ప్రెసిడెంటు రూజువెల్టు ఒక్కడుగాని, ఇరువురు కలిసిగాని రష్యాకు శీఘ్రముగా సహాయముపంపు విషయమున ప్రకటన చేయవచ్చునని హారిమెనుగారు సూచన గావించిరి. ప్రెసిడెంటు రూజువెల్టు మరల నాతో రేపు మాట్లాడగలడు. రేపు వాషింగ్టనులో నే నేమైన చెప్పవలసివచ్చును. అని హారిమెనుగారనిరి.

స్టాలినునుండి రూజువెల్టు కేదైన లేఖ తెచ్చిరా, రష్యా ప్రతిఘటింపగలుగునా? అను ప్రశ్నలకు ప్రత్యుత్తర మొసంగకుండ హారిమెనుగారు తప్పించుకొనిరి.

రష్యాకు అమెరికావారి 30 మిలియను డాలర్ల అప్పు

వాషింగటన్, అక్టోబరు 20:—

ముందు బంగారము యిచ్చు మరతుపై అమెరికా సం॥ రా॥ ఖజానాశాఖవారు రష్యాకు 30 మిలియను డాలర్లు ఋణమిచ్చిరి. అని ఖజానాశాఖ కార్యదర్శి మార్గెంథూగారు ప్రకటించిరి. ఈ వారాంతమున రష్యా బంగారము అమెరికా చేరెననియు, ముందు సామగ్రి పంపు నిమిత్తమై రష్యా యిచ్చును 10 మిలియను డాలరు చెల్లించెననియు ఆయన చెప్పెను. అనుకొన్నదానికంటె 25 రోజులు ముందుగానే ఈధనమును రష్యా చెల్లించెను. 30 మిలియనల ఋణమునకు గాను బంగారము చెల్లించుటకు రష్యాకు 180 రోజులు వ్యవధియుండును. ఈ ద్రవ్యము మందుగుండు సామగ్రికై అమెరికాలోనే ఖర్చుపెట్టబడునని తెలియుచున్నది. ఈ 30 మిలియను డాలరుల ఋణము ఖజానాశాఖవారి స్టైబిలైజేషనుఫండునుండిన చ్చెను. జనరల్ ఫండునుండి కాదు.

అమెరికా నౌకాశ్రయ పరిశీలనము

ఉపసంఘము బర్ముడావచ్చుట

బర్ముడా, అక్టోబరు 21:—

నౌకాశ్రయములను పరిశీలించుటకై అమెరికా సం॥ రా॥ల నౌకావ్యవహార కమిటీయొక్క ఉపసంఘ మొకటి యిచ్చటికి వచ్చెను. ఈ ఉపసంఘమువారు రెండు రోజులు పరిశీలన గావింతురు. సభ్యులకు నావికుల కొసంగబడు గౌరవములన్నియు నొసంగబడెను.

రష్యాకు అమెరికా ధాన్య మవసరము

అమెరికా అధికారుల ప్రకటన

వాషింగ్టన్, అక్టోబరు 20:—

ధాన్యము పండించు ప్రాంతములు జర్మనీ వారి వశమైనందున రష్యావారికి అమెరికా గోధుమలు అవసరమగును అని వ్యవసాయశాఖ అధికారులు చెప్పిరి. పైలీకి యూధాన్యము బదోపియను రష్యాకు విడుదలయగుటకు గాను అమెరికోధుమలను వాడివోస్టాకు పంపవలెనని వీరు సూచించుచున్నారు. యుద్ధమువలన రష్యాకంతే నష్టమైనదని సరిగా తెలియకపోయినను తాము ధ్వంసముచేసిన తావులలో జర్మనులకేమియు మిగలనియు జర్మనీవారు 1941 పంట సంగ్రహించి నలికాలపు నిత్తనములు నల్లుపట్టిన వ్యవసాయపనిముట్లు తాము ధ్వంసముచేసిన ప్రాంతములో లేవనియు రష్యాసంకటమచ్చిన వార్తలవలన తెలియుచున్నదని వారనుచున్నారు.

ఆఫ్ఘనిస్థాన్ తాటస్థ్యము

జర్మన్లను, ఇటాలియన్లను పంపివేయుటకంగీకారం

మిత్రమండలి విజ్ఞప్తిపాలన

లండను, అక్టోబరు 19:—

ఆఫ్ఘనిస్థానములోనుండే జర్మను, ఇటాలియనుల అక్కడినుండి పంపివేయాలని ఆఫ్ఘను ప్రభుత్వము నకు బ్రిటను రష్యా ప్రభుత్వాలు స్నేహపూర్వక విన్నపమొకటి గావించినట్లు యిక్కడి తెలిసిందని రూటరు రాజ్యతంత్ర విలేఖరి దెలుపుచున్నాడు. శత్రుజాతివారు ఆఫ్ఘనిస్థానంలో నుండుట ఆఫ్ఘనిస్థానమునకు, మిత్రమండలికి ఉపద్రవమని యెంచబడెను.

శత్రుజాతులవారు దేశం వదలవలెను

పెషావరు, అక్టోబరు 18:—

జర్మనులు, ఇటాలియనులు ఆఫ్ఘనిస్థానం నుండి వెళ్లిపోవలెనని మిత్రమండలి కోర్కె ప్రకారం కాబూలు ప్రభుత్వంవారిని కోరినట్లు కాబూలు రేడియోస్టేషనులో తెలుపబడెను. జర్మనులను ఇటాలియనులను తమ తమ దేశాలకు సురక్షితముగా ఇండియా, ఇరాకు, టర్కీమీదుగా చేర్చుటానికి బ్రిటిష్ ప్రభుత్వ మొసగిన హామీని కాబూలు ప్రభుత్వం ఒప్పుకొనెను. ఆఫ్ఘన్ ప్రభుత్వ తాటస్థ్యభావం పలుమారు తెలుపబడిందని కాబూలురేడియో తెలిపెను. యుద్ధసమయమున విదేశీయులు ఆఫ్ఘన్ ప్రభుత్వపు తాటస్థ్యానికి యేవిధంగాకూడా భంగం కలిగించకుండామాచుటకు ఆఫ్ఘన్ ప్రభుత్వం ముఖ్యంగా యత్నిస్తున్నది. ఇరుగు పొరుగు దేశాలతో తన స్నేహసంబంధాలకు భంగం కల్గకుండా చూచుటకు ఆఫ్ఘన్ ప్రభుత్వం యత్నిస్తున్నది. ఈ బాధ్యతి విషయమున ప్రభుత్వం వెనుదీయుటలేదు.

క్షేమంగా యూరోపుకు పంపబడెదరు

న్యూఢిల్లీ, అక్టోబరు 20:—

ఆఫ్ఘనిస్థానములోనుండే జర్మను, ఇటాలియనులవల్ల ఆ దేశానికి ఉపద్రవం లేకుండా జేయటానికిగాను బ్రిటను రష్యా ప్రభుత్వాల కోరిక అనుసరించి ఆఫ్ఘను ప్రభుత్వం తమ దేశంలో రాయబారవర్గ ఉద్యోగులు తప్ప యితర సామాన్య జనులందరు ఆఫ్ఘనిస్థానం వదలిపోవలసినట్లు ఆఫ్ఘను ప్రభుత్వం కోరిందని ఒక అధికారి దెలిపెను.

ఈ ఉత్తరవు 90 జర్మనులు కొంతమంది ఇటాలియనులకు (వారిసంఖ్య నికరంగా తెలియలేదు) వర్తించగలదని తెలుస్తున్నది. ఇరాన్ ప్రభుత్వంవలెనాక ఆఫ్ఘను ప్రభుత్వం మిత్రమండలి విన్నపానికి వెంటనే స్నేహభావంతో ఆలకించెను. ఇరాన్‌లో అక్షరాజ్యాల ఏజెంటులు ముందుగనే అక్కడి ప్రభుత్వాన్ని పెడమార్గమున పెట్టి విషమ పరిస్థితి కలిగించగల్గిరి. అట్టిస్థితి యిక్కడ ఆఫ్ఘనిస్థానమున ఏర్పడకుండునట్లు యీ విధముగా ముందు జాగ్రత్త చర్యగ్రహింపబడెను. ఆఫ్ఘనిస్థాన ప్రభుత్వముతో తమ స్నేహమును నిరూపించటానికి బ్రిటిషు రష్య

బాపట్లలో అరెస్టులు

బాపట్ల, అక్టోబరు 18:— శ్రీ స్థానం పార్థసారథి, రజాక్ సాహెబ్, జల్లు వెంకటేశ్వర్లు, ఎ. వెంకటేశ్వరరావు, గార్లను డిఫెన్సు ఆఫ్ ఇండియా యాక్టుక్రింద బాపట్ల పోలీసు సబ్ యిన్ స్పెక్టరు శ్రీ యన్. బి. వెంకోబరావుగారు అరెస్టుచేసిరి. వీరు బాపట్ల సబ్ జైలునందుంచబడిరి.

(స్వ. వి.)



ఈ రోజు నీ పండ్లకు మేక్‌లీన్స్ టూత్ పేస్టు వాడితివా?

? - !! ★ నేనెప్పుడుతప్పను

ముత్యాలవలె మెరుస్తూ ఉండే పళ్లూ, ఆరోగ్యవంతమైన చిగుళ్లు, శుభ్రమైన నోరు కావాలంటే మేక్‌లీన్స్‌టూత్‌పేస్టు వాడండి. పండ్లమీద మరకలు పోగొట్టి, పండ్లకు మెరుగు నిచ్చును. మిత వ్యయకరమైనది.



No. 41.

అనుదిన అలంకారము

కాంతివంతమైన నిడుపాటి కేశములకు ఇండియాలోని స్త్రీ లందరు రాయల్ అండ్ రన్‌కిన్‌సు వారి

కాన్‌థరిడైన్ తల నూనె

వాడుదురు

LOOK FOR ROYAL & RANKIN Cantharidine Hair Oil

హోల్ సేల్ డిస్ట్రిబ్యూటర్లు:— ది ఐడియల్ ఏజన్సీస్, 148, బ్రాడ్వే, మద్రాసు. హెడ్డాఫీసు:—సెంట్రల్ ఇండియా హోలుసేలు హౌసెట్, లిమిటెడ్, 6, సర్ రోడ్రిక్, కలకత్తా.

నెల్లూరు అల్లరుల విచారణ :

హిందువులపట్ల అధికారులు దాక్షిణ్యము చూపిరి!

మరింత కరుకుగ వ్యవహరించి యుండవలెనని మహమ్మదీయప్రతినిధి ప్రకటన

ఇది అధికారులకు, హిందువులకు ఏర్పడిన తగాదాయని హిందూప్రతినిధి ప్రకటన

ప్రిస్టీవిచారణ—హిందువుల సాక్ష్యము ముగియుట

(మా ప్రత్యేక ప్రతినిధివద్దనుండి)

నేటిదినము నెల్లూరుకాల్పుల విచారణలో హిందువుల సాక్ష్యము ముగియగనే హిందువుల ప్రతినిధి రా॥ బి॥ కృష్ణారావుగారొక సూచన గావించిరి. ఇది కేవలము హిందువులకు అధికారులకు సంబంధించిన తగాదాయనియు, మహమ్మదీయులను సాక్షులుగ విచారింప నవసరము లేదనియు, అధికారపక్షము సాక్షులను విచారించినచాలననియు చెప్పిరి.

మహమ్మదీయుల ప్రతినిధి ఆస్కారుఅలిగారు ఈ సూచనను ఆక్షేపించుచు, అధికారులు హిందువులపట్ల దాక్షిణ్యము చూపిరనియు, ఇంకను కరకుగ నుండవలసినదనియు, అధికారుల చర్యను సమర్థించుటకు మహమ్మదీయులు సిద్ధముగ నున్నారనియు మహమ్మదీయుల సాక్ష్యము తీసికొనుట అవసరమనియు వాదించిరి.

తుదకు రేపటినుండి మహమ్మదీయులసాక్ష్యము తీసికొనుటకు విచారణాధికారి ప్రిస్టీగారు అంగీకరించిరి.

నెల్లూరు, అక్టోబర్ 20:—

నెల్లూరి దసరా అల్లరులు 7 వ దినము విచారణ ప్రిస్టిలీగారి అధ్వర్యము క్రింద నెల్లూరు కలెక్టరాఫీసు భవనమునందు నేడు జరిగెను.

హిందువులసాక్ష్యము ముగియుట

హిందువుల తరపున సాక్ష్యము ఈ దినముతో పూర్తియయ్యెను. మొత్తముమీద 52 మంది హిందువులు సాక్షులుగా విచారింపబడిరి.

హిందూ ప్రతినిధి సూచన

ఈ దినము విచారణ ప్రారంభము కాకపూర్వము హిందువుల ప్రతినిధి యైన రావు బహద్దరు యెం. యస్. కృష్ణారావుగారు హిందువులతరపున సాక్ష్యము పూర్తికాగనే అధికారుల తరపు సాక్షుల విచారణ ప్రారంభించవలసి యుండునని చెప్పిరి. ఇప్పుడు తగాదా అధికారులు హిందువులకు చేసిన అపచారములను గూర్చి యనియు, ఈ విచారణ అందులకే జరుగుచున్నదనియూ మహమ్మదీయులకు యిక్కడ సాక్ష్యము నిచ్చుటకు తావు లేదనియూ చెప్పిరి.

మహమ్మదీయ ప్రతినిధి వైఖరి

మహ్మదీయ ప్రతినిధియైన అస్కరాలీగారు హిందువులు మహమ్మదీయులకు చేసిన అత్యాచారములను గూర్చి సాక్ష్యము నడిపించుటకు సిద్ధముగా నుండెననియూ, అదిగాక అధికారులు తీసుకొనిన చర్యను సమర్థించుటకు కూడ మహమ్మదీయులు సంసిద్ధులయియున్నారనియు ప్రభుత్వమునకు యికముందు నడుచుకొనవలసిన విధానమును గూర్చి సలహాల నొసగెదమనియూ చెప్పిరి.

పి: పున్నయ్యగారు (అధికారుల వకీలు) మహమ్మదీయులు ముందుగా తమ యొక్క కేసును నిర్ధారణ చేయవలసియున్నదనియూ వారికి ఈవిచారణతో సంబంధములేని యెడల ముస్లిము లిందులో పాల్గొని యుండగూడదనియూ చెప్పిరి. మహమ్మదీయులు మాకు సహాయము చేయనక్కరలేదనిరి.

క్రిష్ణారావుగారు:— అధికారులు తమ సాక్షులను తీసికొనివచ్చుటకెందుకు వెనుకాడుచున్నారో తెలియడములేదు.

ప్రిస్టిలీగారు:—(మహమ్మదీయుల నుద్దేశించి) మీకేమైన అభ్యంతరమున్నదా?

అస్కరాలీగారు:—అధికారులింతకంటె కరకుగానుండిన బాగుండెడిది. వారుహిందువులయెడ చాల దాక్షిణ్యము వహించిరి. అయిననూ అధికారులను మేము నిందించ తలచలేదు.

క్రిష్ణారావుగారు:—మొన్న కొట్లాటల సందర్భములందు ఉభయులు ఒకరినొకరు కొట్టుకొనినారని మహమ్మదీయులు కేసులు పెట్టుకొని యున్నారు. ఆకేసులు విచారణలోనున్నవనియు కావున మహమ్మదీయులు కొట్లాటలను గూర్చి సాక్ష్యమునీయ వీలుండదు.

అస్కరాలీగారు:—కొట్లాటలవివరములలో నికిపోకుండా కొట్టబడినవారు వచ్చి సాక్ష్యములనిచ్చెదరు.

ప్రిస్టిలీగారు :—విచారణ జరుగుచుండిన కేసులనుగూర్చి నేను యే సాక్షిని మాట్లాడనీయను.

అంతట మహమ్మదీయులు రేపటినుండిన సాక్ష్యములు నడిపించెదమని చెప్పిరి.

ఏ. వి. సుబ్రహ్మణ్యశాస్త్రిగారు

ఏ. వి. సుబ్రమణ్యశాస్త్రిగారు సాక్ష్యము నిచ్చుచూ ఈక్రిందివిధముగా చెప్పిరి:— శాస్త్రుల్కిత్యా హిందువులకు పులివేషములు దసరాపండుగ దినములందు వేయుటవసరము. నేను శాస్త్రములను పురాణములను చదివితిని. (పులివేషములు హిందువులకు మతరీత్యా ముఖ్యమని ప్రమాణములను నిరూపించుచూ నొక స్టేటుమెంటును ప్రిస్టిలీగారికి సాక్షి సమర్పించెను).

క్రాసు పరీక్ష

క్రాసుపరీక్షకు సమాధానము చెప్పుచూ శాస్త్రిగారు యిట్లు చెప్పిరి:— 20 సంవత్సరములుగ ఈ వూరియందు కాపురమున్నాను. కాశీలో సంస్కృతము చదువుకున్నాను. కలకత్తాలోను, బరోడాలోను, దసరాపండుగలప్పుడు పులివేషములు వేయగా నేనుచూచినాను. మైసూరులో దసరా ఉత్సవములలో పులివేషములు వేయడము నేను చూడలేదు.

మహమ్మదీయ ప్రతినిధి అస్కరాలీగారి క్రాసుపరీక్షకుసాక్షి ఈ క్రిందిసమాధానము చెప్పిరి:— నేను దసరాలలో పులివేషములు వేయడం పదిసార్లు చూచివుంటాను. అపుడు లైసెన్సులు పుచ్చుకొన్నది లేనిదీ నాకు తెలియదు. నేను రెండుసార్లు దసరా ఉత్సవములు చేసినాను. లైసెన్సులను తీసికొని యుండలేదు. వారు ఆక్షేపణచేసినదిలేదు.

1926 సంవత్సరములో ఒకసారియు, మూడుసంవత్సరముల క్రితమొకసారి మహమ్మదీయులు తగాదా పెట్టినట్లు తెలుసును. హిందువులు పులివేషములు ప్రధానముగా పెట్టుకొని తెదితరముగా అనేక వేషములు వేయుదురు. మహరము పండుగలో మహమ్మదీయులు అనేకవేషములు వేయుగా చూచినాను.

అస్కరాలీగారు:—మహమ్మదీయులు పులివేషము గాక మరియే యితరజంతువు వేషమైనా వేయగా చూచినారా?

సాక్షి:—కుక్కవేషము వేయగా చూచినాను: (నవ్వు.)

ప్రిస్టిలీగారు:—మీకు తెలినంతవరకు నెల్లూరులో యెక్కడైనా ఉత్సవముల విషయమై తగాదాలు వచ్చినసంగతి మీకు తెలియునా?

సాక్షి:—నేను తగాదాలవిషయమై వినలేదు.

నాగిరెడ్డి శేషిరెడ్డిగారు

నాగిరెడ్డి శేషిరెడ్డిగారి సాక్ష్యమిచ్చుచు ఇట్లు చెప్పిరి:—

మావూరు ఇందుకూరుపేట. మావూరిలో హిందువులు దసరాలప్పుడు పులివేషములు వేస్తూంటారు. నాకు తెలిసినప్పటినుండీ మావూరిలో దసరాపండుగలప్పుడు ఈ వేషములు వేస్తూనేవున్నారు. ఈ సంవత్సరము మాత్రము లైసెన్సులులేనిది పులివేషములు వేయగూడదని దండోరా అధికారులువేయించినారు. మొదటి రెండురోజులు పెద్దపులివేషములు వేయలేదు. తరువాత సబఇన్‌స్పెక్టరుగారు బందోబస్తురాగావారికి హిందువులహక్కులనుగూర్చి చెప్పినాము. అంతట పోలీసులధికారులు దర్యాప్తుచేసి ఉత్సవములకు మాత్రము లైసెన్సులనిచ్చి పులివేషములకు మాత్రము అనుమతినివ్వలేదు.

క్రాసుపరీక్షలో సాక్షి యీ ఈవిధంగా చెప్పిరి:—

పులివేషములు వేసుకొన్నందుకు మావూరిలో నిరుటి సంవత్సరము గలబాజరిగియుండలేదు. పోలీసు అధికారులు గత సంవర్షరము దసరాలకు మా గ్రామము వచ్చిన సంగతి నాకు తెలియదు.

ముస్లిము ప్రతినిధి క్రాసు పరీక్షచేయగా హిందువులు దసరాలో కుక్క వేషములు వేస్తారో లేదో తనకు తెలియదనియూ, నెల్లూరిలో హిందూ మహమ్మదీయుల తగ్గాదాలవిషయము తనకు తెలియదనియూ చెప్పిరి.

హిందూమహాసభ కార్యదర్శి సాక్ష్యము

బి. నరశింహమూర్తిగారు (యిందూమహాసభ కార్యదర్శి) సాక్ష్యమిచ్చుచు ఇట్లు చెప్పిరి.— నెల్లూరి హిందూ మహాసభవారు పులివేషములు వేసికొనుటకు ఊరేగింపులను దసరా పండుగలప్పుడు తీసుకొనిపోవుటకు జిల్లా కలెక్టరుగారికి అప్లికేషనులు పెట్టియుండిరి. హిందూ ముస్లిము సఖ్యతకొరకు హిందూ మహాసభ ఉపాధ్యక్షుడు నేను గట్టి ప్రయత్నము చేసితిమి.

హిందువులే రాజీప్రయత్నములు జరిపిరి

నేను జిల్లా కలెక్టరుగారిని ఈ సందర్భమునందు దర్శించినప్పుడు అధిక సంఖ్యాకులగు హిందువులే మొదట రాజీప్రయత్నములు చేయవలెనని చెప్పిరి, అల్ప సంఖ్యావర్గమునకు కొంత రాయితీచూపించ నుద్దేశముతో మేమే మంతనాలు జరుపుటకు ఉత్తరములు వ్రాసితిమి. దసరాపండుగలు దగ్గరకు వచ్చియుండుటచేతను వ్యవధిలేనందున జాబు తెచ్చు మనిషివెంట జవాబులుపంపమని కోరియుంటిని. మహమ్మదీయప్రతినిధులైన అన్సారీగారు డా॥ సలాము మహబూబు ఖానుగారలు సమావేశమునకు వచ్చియుండిరి. అధికారులు సమావేశమునందు సూత్రధారులుగ నుండునట్లు చెప్పిరి. సూపరింటుగారు దయతో సెప్టెంబరు 11, 14 తారీఖులందు నాకు జాబు వ్రాసియున్నారు. ఆయనతో మాట్లాడిన ఫలితంగా ఆయన యెన్ని ఉత్సవములు, ఊరేగింపులు తీసికొని వెళ్లవలసియున్నదీ, జాబితాయియనని కోరిరి. ఊరేగింపులకు లైసెన్సులనిస్తాము. పులివేషముల కీయమని చెప్పిరి.

ఊరేగింపులకు కూడ లైసెన్సుల నివ్వలేదు

చివరికి దేనికీ లైసెన్సుల నీయలేదు. లైసెన్సులు దేనికీ యీయుటకు వీలులేదని 21 వ తేదీ రాత్రి 11-20 నిమిషములకు నోటీసుల నందచేసిరి.

కలశం పెట్టుకొనుటకు అనుమతి

జిల్లా సూపరింటుగారు, జిల్లా కలెక్టరుగారు కలశము పెట్టుకొనుటకు స్థలనిర్దేశముకొరకు ఆదివారము అయిదుగంటలకు వచ్చెదమని చెప్పిరి. నేను హిందూమహాసభ అధ్యక్షుడు బస్సుస్టాండువద్ద వేచియుంటిమి. అధికారులు పదినిమిషము లాలస్యము గా వచ్చిరి. అధికారుల వాక్యమునుబట్టిచూచినారు ఈ విషయమై శ్రద్ధచూపుచున్నట్లు నాకు తోచలేదు. మేము చెప్పిన సలహాలన్నిటికి యేదో ఒక అభ్యంతరము చెప్పుచునేవచ్చిరి. అప్పుడు నేను అధికారులకు సంతపేటలో నున్న ఆంజనేయస్వామి దేవాలయము దగ్గరనైన యాకలశమునుంచుట కనుమతి నీయమని చెప్పితిని. ఆచుట్టుప్రక్కల నెవ్వరు మహమ్మదీయులులేరు, ఆవీధి నెవరూ కూడా నడవరని చెప్పితిని.

కలెక్టరుగారంతట చుట్టుప్రక్కలనున్న ముస్లిము దుకాణదారులకుగాని, దారిబోయే మహమ్మదీయులకుగాని, బస్సులో పోయే ముస్లిము డ్రైవరుకుగాని కలశమక్కడ గనక పెట్టినట్లయితే అభ్యంతరముండునని చెప్పిరి. మేము సెప్టెంబరు 24 తేదీన ప్రభుత్వమునకు తంతులు నిచ్చితిమి.

అధికారుల వైఖరి ఖండన

తుపాకి కాల్పులను గూర్చి విచారించుటకు డి. డా. జి. గారు నెల్లూరికివచ్చిరి. నేను మహాసభాధ్యక్షుడుగారు ఆయననుపోయి దర్శించితిమి. నేను హిందూమహమ్మదీయుల సమస్యను పరిష్కరించుటకు రాలేదనిచెప్పిరి. ఆయనకు జిల్లా సూపరింటుగారికి మర్యాదమన్ననలేయిరు. పెద్దమనుష్యులతో యెట్లా నడుచుకోవలెనో తెలియదని చెప్పితిని. తుపాకీల కాల్చిన గంటవరకూగాని ఆయన వచ్చిచూచుటకు తీరుబడికాలేదని చెప్పితిమి. పోలీసధికారులు పూర్తిగా మహమ్మదీయ పక్షపాతులై వున్నారు. కటారివారిపాలెంలో ఇద్దరు మహమ్మదీయులను వారు దుండగములకు చూపినవారు పట్టియియ్యగా వారినివదిలిపేసినారు. స్టోనుహౌసుపేటలో మహమ్మదీయులు కత్తులుకటారులు పుచ్చుకొని తిరుగుచుండగా వారిని స్వేచ్ఛగా వదలివేసిరి. హిందువులకు జామీను యివ్వవలసిన నేరములకైననూ జామీనులే నిరాకరించిరి. నేను మా కార్యదర్శులలో నొకరను రామమూర్తిగారికొరకు జామీనివ్వబోగా జిల్లా సూపరింటుగారు వెళ్లిపొండని గర్జించిరి. కె. మునిసుబ్రహ్మణ్యము అను నాయనను అరెస్టుచేయగా జామీ నివ్వరని పోలీసువారి దగ్గరకు పోక సబు మేజిస్ట్రేటుగారి దగ్గరకు పోతిమి, ఆయన తనకు ఎఫ్. ఐ. పి. వచ్చియుండలేదని చెప్పినాడు. అంతట సబు డివిజనలు మేజిస్ట్రేటుగారి దగ్గరకు పోతిమి. ఆయనకూడ తనకు ఎఫ్. ఐ పి. (first information report) రాలేదని చెప్పినాడు. అంత జిల్లా జడ్జి దగ్గరకు పోగా ఆయన జామీను యిచ్చుచూ పోలీసువారిచర్యను నిరసించెను.

క్రాసు పరీక్ష

క్రాసుపరీక్షచేయగా సాక్షి ఈ క్రింది విధముగా చెప్పిరి. హిందూమహాసభయొక్క ఉద్దేశములతో ఈవూరిలోను హిందులందరూ ఏకీభావముతోనే వున్నారు. అభిప్రాయ భేదము లేమీ లేవు. మేము ఈవూరనున్న అన్నిసంఘములవారితోను సంభాషించితిమి. వారందరూ హిందూమహాసభ అభిప్రాయములకు చేయూతనిచ్చుచున్నారు. నేను యెప్పుడునూ జిల్లా సూపరింటుగారు మర్యాద తెలిసినవాడుగా యెంచలేదు. జిల్లాకలెక్టరుగారితో పోయి మాట్లాడడము సరదిగాను ఆనందంగాను వుంటుంది. యీయనదగ్గరకు పోవుటకు మనస్కరించదు.

మహమ్మదీయప్రతినిధి క్రాసుపరీక్షచేయగా ఈవిధముగ చెప్పిరి. ప్రైవేటీ ఫ్యాక్టరీయందు హిందువులే యెక్కువమంది పని చేయుచున్నారు. ట్రంకురోడ్డుమీదయెక్కడ మసీదులులేవు. సంతపేటలో ట్రంకురోడ్డుకు దూరంగా ఒక మసీదు వుంది.

* * * *

తనకేమి తెలియదని జిల్లాకలెక్టరు చెప్పుట

నెల్లూరు, అక్టోబరు 20:— జిల్లాకోర్టు మునసబుపై 144 వ సెక్షను ఉత్తరువు జారీచేయుటకు పోలీసు ప్రయత్నించిన విషయమై మా ప్రతినిధి జిల్లా కలెక్టరుగారిని సందర్శించి ప్రశ్నింప ఈ విషయమై తనకేమియు తెలియదని వారుచెప్పిరి.

4 తప్పులకుకూడ బహుమతి— అతిసులభము— మా పజిలులో తప్పక పాల్గొనుడు:—

గెలవండి మొత్తము రు 1500 లు బహుమానములు

గ్యారంటీ బహుమానము మొత్తం రు 750 లు

వరలక్ష్మి పజిల్ నెం 2 పాలకొల్లు

2 కూపన్లకు 0-8-0 (రెండు కూపన్లు తక్కువ అంగీకరించము) 6 కూపన్లు 1-0-0-0

ముగింపు తేదీ 28-10-41 (పొరుగూరువారు ముగింపునాడుకూడా పోస్టు చేయవచ్చును) ఫలితములు ది 9-11-41

రు 600 లు రైటు అన్సరుకు బహుమతి రు 200 లు 2 తప్పులకు రు 100 లు నాలుగు తప్పులకు

రు 300 లు ఒక తప్పుకు ,, రు 150 లు 3 తప్పులకు రు 150 లు మెరిట్ బహుమానములు

వ 1	ర	ల 2	క్ష్మి		ని 3	4	ము
డు			గెలవండి!		గ		
	డు	ము		5	ల	ము	
1500			6	లి			7
మూ 8		డు	న		క 9		ర
			10	మ	సులభము!		
క 11		ల	ము		12	డు	డు
ము		బా 13		డు			

[శబ్దార్థచంద్రికయే ఆధారము.]

ది 12-10-41 తేదీని "ఆంధ్రజ్యోతి" పత్రికలో మా పజిలు తాలూకు బ్లాకు పొరపాటు పడినందున ముగింపు తేదీ 22-10-41 నుండి ది 28-10-41 తేదీకి మార్చబడినది.

ఆధారములు అడ్డము:—1. మా పజిల్ సంస్థపేరు. 3. '—' నిలకడమీదబడిరాదు తేలును. 5. కొండతీకి '—' జీవనాధారము. 6. సుగ్రీవుని విరోధి. 8. 'వీనికిరుడు' .8 ఎంతచెప్పిననూ వినడు. (8 అక్షరములు) 9. కత్తిరించుసాధనము. 10. లక్ష్మీదేవి .01 దేవి. 11. పద్మము. 12. వీనిగుణము మాన్పట సామాన్యముగా కష్టమే. 13. పిల్లవాడు.

ఆధారములు నిలువు:—1. ఉపనయనము. 2. ముహూర్తము. 4. లోకము. 5. గ్రామదేవతలకు జీవులను '—' వేయుట మహాపాపము. 6. కపులు .8 7. నేల. 8. ఎలుక.

స్థిరపదములు అడ్డము:—3. నిజము. 6. వాలి. 9. కత్తెర. 10. రమ. 11. కమ్మ .11 లము. 13. బాలుడు,

,, నిలువు:—4. జగము. 6. వానరములు.

కూపను నెం..... సంతకం:.....

విలాసము!..... ... తేదీ!.....

గమనిక:—నిబంధనల కొరకు, కూపన్లకొరకు నేడే వ్రాయుడు.

మే నేజరు,

వరలక్ష్మి పజిల్స్, (ఎ) పాలకొల్లు

డా॥ రెడ్డిగారి ఉపన్యాసం

(2 వ పేజీ తరువాయి)

ఉత్తీర్ణులయిన చాలని విద్యార్థులు ఆశించరా (నవ్వు) ఇంతకన్న ఉత్తమ మార్గమేది? ముఖ్యముగ రాజకీయ సంస్కరణలందు రెండు అంశములు గమనింపదగియున్నవి. వ్యక్తిగతముగ గాక రాజకీయములను ప్రధానముగ ఎంచుట నిత్యపరిపాలనా వ్యవహారములుగ గాక ప్రత్యేకచట్టరూపమున ఈసంస్కరణలు జరుగుటయు అవసరము. రాజప్రతినిధి కార్యవర్గ విస్తరణలో ఇందేదియు కూడ అనువర్తింపబడలేదు. ప్రఖ్యాత ప్రజాపక్షనాయకులను ఆ పదవులకు నియమించలేదు. దీనికంతకు కారకులెవరు? ప్రతిష్టంభనను తెచ్చిపెట్టినదెవరు, దేశమునందలి ప్రధాన పార్టీలు హర్షించునదే. ప్రతిష్టంభన పరిష్కరింపజాలము. కత్తులు, కత్తులు దూసుకొనువారిని ఒకయెరలో యెట్లు ఇముడ్చగలము. అట్టి కత్తుల ప్రతినిధులనందు చేర్చిన అది కార్యనిర్వహణ మండలిగ నుండక కార్య సంహారవర్గము కాగలదు: కాంగ్రెసు, లీగు, హిందూ మహాసభల వైఖరివల్లనే ప్రతిష్టంభన తలలు దాటిపోయినది. అయిననుఅతనుచే సినదంతా సంతృప్తికరముగ లేకపోయినను చేసిన దానికి కృతజ్ఞత తెలుపవలసియున్నది. ఉద్యోగములను, భారతాయత్తము చేయమని ఎంతకాలమునుండియో చేయుచున్న ఆందోళనకు ఇదియొక ఫలితము. ఆశోకునికాలమునగాని, చంద్రగుప్తునికాలమునగాని, బౌరంగజేబుకాలమునగాని సాధించలేని సమఖ్యమ సామ్రాజ్య సరిహద్దులను బ్రిటిషు పాలనకాలమున సాధింపబడెను. మనకిచ్చిన దానితో తృప్తిపొందు స్వభావము మనకు పుట్టుకతోలేదు. అందువల్లనే ద్రవిడస్థానములు, పాకిస్థానములు క్రిస్టోస్థానములు కావలెను ఆందోళనలు బయలుదేరుచున్నవి. డిఫెన్సు కొన్సిలు నిర్మాణముతో, రాష్ట్రములు, సంస్థానములు భారతదేశరక్షణను గూర్చి చర్చించుకొని ప్రయత్నములు గావింపదగిన అవకాశములు గల్పింపబడినది, ఇందు కొన్ని మార్పులను పురస్కరించుకొనియైన మన మిత్రులు తమ వైఖరిని పునర్విమర్శ చేయగోరుచున్నారు.

అహింసాఘాతము

ప్రస్తుత సంగ్రామమునందు విమానాంగబలము, ప్రాంచీయ, దేశీయ సరిహద్దులను రూపుమాపె ననవచ్చును. దాస్యమునందు సామర్థ్యమును హెచ్చించుచు తలఎత్తనియ్యకుండ బ్రిటిషు ఇంతకాలము మనలవారికాలి క్రింద అణగద్రొక్కి యుంచినటుల ఏప్రభుత్వమునగాని సామ్రాజ్యమునగాని నిలచియుండలేదు. బ్రిటిషుప్రభుత్వమువారు తమ సామ్రాజ్యమును నిలుపుకొన ఎంచుచో ఈ నిర్ణయమును వారికే వదలెదను (నవ్వు) భారతదేశమును, కెనడా, ఆస్ట్రేలియాలవలె, సమానహోదాకు వచ్చుటకు తోడ్పడవలెను. (హర్షము) బ్రిటిషువారు భారతప్రజానాయకులం తమ వైఖరిని మార్చుకొనవలసిన కాలమాసన్నమైనది. పట్టుదలలు దురభిమానమునకు ఇది సమయముగాదు. సామ్రాజ్యం అను పదమునకు ప్రాతఅర్థమునే ఉంచుకొనరాదు. అహింస మంచిగానిండు - చెడ్డగానిండు సంగ్రామసాగరమైయున్న ప్రపంచమునందు అహింసతో మడిగట్టుకొనెదమన్న మృత్యుముఖమునన్నప్రజలకు అంతక్రూరకఠినపథ్య మింకొకటి యుండబోదు.

మరతులపై సహకార మొనర్చెదమనుట పాడిగాదు. స్వరాజ్యము ఒకరిచ్చునది ఇంకొకరు పుచ్చుకొనునది కాదనియు, బ్రిటిషువారి వాగ్దానములు పట్టి నీటిమాటలనియు తెలుపువారు, ప్రజాబలమే తమ బలమని తెలుపువారు హామీలకు మరతులకు పాల్పడి, అట్లాంటిక్ ఛార్టరు వంటివాటికై అట్టులు చాచుట ఏల? భారతదేశములోని ప్రతిపార్టీవారునూ, బాహాటముగ గాకపోయిన, అంతరార్థముగనైన ప్రభుత్వము తమ హక్కుల నామోదించ మనుట తమను చేపట్టె ఇతరులను పడగొట్టమనుటయే గదా! ఎవరిమటుకు వారు అటులచెప్పిన ప్రభుత్వము చేయునదేమి?

మరతులేని సహకారము

కాంగ్రెసు ప్రస్తుతము బాధ్యతను వహింపదలపెట్టిన ఈపంపిణీ గోల ఇంతటితో ఆగగలదు. అంగీకరింపదగిన తమ్మతమ్ము ప్రతిపాదనలను ఆ యా పక్షములవారు బయటపెట్టదనుచు, సమన్వయము, సరసభావములే నిచో అవన్నియు వృథా. అందరు కలసి బాధ్యతవహించవలెను. నామిత్రుడు ప్రకాశంగారు గవర్నరు జోక్యము గలిగించుకొననని పూర్తిగ హామీనిచ్చినగాని ఈ దఫా కాంగ్రెసు పదవులు స్వీకరించమని చెప్పిరట. వారట్లు చెప్పియుండ రనుకొందును. అనుకొన్నను, దానిని నమ్మను. మైనారిటీల హక్కులు - వెనుకటి హామీల గాథ - విమోచన దినోత్సవములు - నాటి మాటలవారు మరచిరా? ఇటు వీరు హామీ ఆడిగిన అటు మైనారిటీ లడుగరా? కొంప తనులపడుచుండ, సోదరులు, కలహకారణమున బూడిదనైన పంచుకొనెదము గాని, మాకు సంబంధము లేదని ఊరకొన తగునా? రోగిమంచముపై నుండగ, మీరు యిచ్చువది నిర్ణయించినగాని నైద్యుడు చికిత్స చేసెదననిగాని, చనిపోరున్నవాడు బ్రతికినవాడికిచ్చునదేమో తెలిపినగాని వీరు కలసిరామనిగాని భీష్మించుకొనిన ప్రయోజనమేమి? భారతదేశమందలి వివిధపక్షములవారు కలసి రావలెను. ప్రభుత్వములో పార్టీ మొహమాటములను సూత్రములను పరిత్యజించవలెను. మీరు ఫలానప్పుడు అధినివేశము నిచ్చెదమని చెప్పమనిన, మీ అంతకలహములు ఫలానప్పుడు అంతమవునని వాగ్దాన విధముగా చెప్పిరి. ఉద్దేశములతో ఈవూరిలోను హిందులందరూ ఏకీభావముతోనే వున్నారు. అభిప్రాయ భేదము లేమీ లేవు. మేము ఈవూరనున్న అన్నిసంఘములవారితోను సంభాషించితిమి. వారందరూ హిందూమహాసభ అభిప్రాయములకు చేయూతనిచ్చుచున్నారు. నేను యెప్పుడునూ జిల్లా సూపరింటుగారు మర్యాద తెలిసినవాడుగా యెంచలేదు. జిల్లాకలెక్టరుగారితో పోయి మాట్లాడడము సరదిగాను ఆనందంగాను వుంటుంది. యీయనదగ్గరకు పోవుటకు మనస్కరించదు.

మహమ్మదీయప్రతినిధి క్రాసుపరీక్షచేయగా ఈవిధముగ చెప్పిరి. ప్రైవేటీ ఫ్యాక్టరీయందు హిందువులే యెక్కువమంది పని చేయుచున్నారు. ట్రంకురోడ్డుమీదయెక్కడ మసీదులులేవు. సంతపేటలో ట్రంకురోడ్డుకు దూరంగా ఒక మసీదు వుంది.

బరంపురం బ్యాంకు ఉద్యోగస్థుల అరెస్టు

ఫోర్జరీ - నేరారోపణ

బరంపురం, అక్టోబరు 21:— భగవాను ఫాడీగారు యిక్కడ యరిపిరిండ యలు బాంకిలో డిపాజిటు చేసిన 11,000 రూపాయిలను హరించుట, ఫోర్జరీ చేయుట కూడా జరిగినందున యీ బాంకి వుద్యోగస్థులలో మరి యిద్దరిని అనగా కాషియరు శ్రీ. వి. రాఘవరావుగారినీ, పెద్దమరాబు శ్రీ. నాగభూషణంగారిని పోలీసువారు నిన్నటి సాయంకాలం అరెస్టుచేశారు. వీరిని జామీనుమీద విడిచిపెట్టవలదని సబుడివిజనలు మేజిస్ట్రేటుగారి అంగీకరించలేదు. వీరినిద్దరిని జామీనుమీద విడుదల వదలుటకు యీవాళ సెషన్సు జడ్జీకోర్టులోర్జీపెట్టి మళ్లీ పిటిషను పెడతారు. అక్కాంటెంటు వేంకటేశ్వర్లుగారిని మరి ముగ్గురిని యిదివరకే కేడిలు అరెస్టు చేశారు. ఇప్పటివరకు మొత్తం ఆరుగురిని అరెస్టు చేశారు. (స్వ. వి.)

రష్యాకు అమెరికనుల సహాయం

రూజువెల్టుకు ప్రజలమహజరు

న్యూయార్కు, అక్టోబరు 21:— అమెరికాలోని ప్రొటెస్టంటు క్రయిస్తవ బిషప్పులు 1,000 మందియున్న, విద్యాశాఖాధ్యక్షులను, పత్రికాసంపాదకులను ప్రెసిడెంటు రూజువెల్టుగారికి ఒక మహజరు దాఖలుచేశారు. రష్యాకు సహాయముచేయు నిమిత్తమై ఎటువంటి త్యాగమునైనా తాము చేయుటకు సిద్ధంగా ఉన్నామని ఆ మహజరులో వ్రాసినారు. ప్రజాస్వాతంత్ర్యాన్ని రూపుమాపడానికి బయలుదేరిన శత్రువుమీదకు అమెరికానుండి స్వాతంత్ర్యదీక్షాపరులు దండయాత్ర సాగించాలి అని తాము వ్రాశారు. అమెరికానుండి యీదండయాత్రను త్వరగా సాగించాలి అని కోరినారు.

ఇంగ్లాండుపై విమానదాడి

లండను, అక్టోబరు 21:— ఇంగ్లాండుపై గతరాత్రి కొలది జర్మనీవారు కొన్ని విమానాలు తూర్పుకోస్తామీదకు వచ్చినట్టు అనేకప్రాంతాలలో బాంబులు వేసినట్టు మెర్సీసైడుమీదను, వేల్సు ఉత్తర భాగమందు కూడా బాంబులు వేయబడెను. ఆర్థ రాత్రి తర్వాత విమానదాడి బరుగలేదు. చాలా ప్రదేశాలలో సాత్తున్నట్టం కలిగిందంగా కొలదిజనహానికలిగెను. కొందరుమరణించిరి. వారు

బొంబయి స్టాకు ఎక్సుచేంజి

బొంబయి, అక్టోబరు 21:— బొంబయి స్టాకు ఎక్సుఛేంజి నేడు వ్యాపారము చేయుటలేదు, మూసివేయబడినది.

మిత్రమని వారడుగవచ్చును. ఈ బితండ వాదము కంతకు ముల నింతటితో చాలించి వాగ్దానాలో నాయుడు కులచర్చలు ప్రతిష్టంభన పరిష్కారమునకుపరిష్కారితీయగలవని తలంతును. మనము మన జాతియశ్రేయము నెంచి, ప్రపంచపరిస్థితులను గమనించి, ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకొనుట మాని, శత్రువును తుదముట్టించుటకుసహకారముతో మెలగవలెను. (దీర్ఘహర్షధ్వానాలతో అభివందనములతో సభ ముగిసెను.)

లండను మార్కెట్లు

(యూ. ప్రె. కేబిల్)

లండను, అక్టోబరు 20

స్టాక్‌ఎక్స్ఛేంజిలో ధరలు చాలావరకు మందంగా నుండెను. గిల్టు ఎడ్జెలు కొద్దిగా పెరిగెను. టైలుస్టాక్సు యథాప్రకారంగా నుండెను. దక్షిణ అమెరికా టైలుస్టాకుల వెల తక్కువగానుండెను. విదేశీయ బాండ్లలో జపానుబాండ్లు నామకంగా చురుకుగా నుండెను.

విదేశ ధరలు

(రూటరు ప్రత్యేకపత్రిక)

లండను వెండి బంగారు

లండను, అక్టోబరు 20:—

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23 7/16	23 1/2

బౌన్సుబార్ బంగారు పౌ 8 8-0 8-8

లండను స్టాక్‌మారకము

లండను, అక్టోబరు 20:—

	కడపటిధర	నేటిధర
యూపాయిపత్రములు	3½% పౌ 71½	69½
కానాసోల్సు	2½%	82-1/8 82 1/4
కన్సల్సు	3½% 105-15/16	106/-
యుద్ధపత్రములు	3½ 105-15/16	106½
ఫండింగులోను	4%	114-1/8 114-3/8
లిక్విడేటరుబాండ్లు	4% పౌ 138½	138½
చార్టర్డుబ్యా॥ ఐ	& సి. 3-5/8	9-7/16
ఈస్టరను బ్యాంకు	పౌ 5/-	5
హాంగ్ కాంగ్ ప్యా గేబ్యాంకు	78/-	76/-
సేమనర్ బ్యా కుఆఫ్ఇండియా	38/-	36/-

న్యూయార్కు మారుదాది

న్యూయార్కు, అక్టోబరు 20:—

	శనివారము క్లోజింగు	సోమవారము క్లోజింగు
డిసెంబరు	16.30/16.30	16 00/16.07
జనవరి 1942	16.42/16.42	16 07/16.07
మార్చి	16 58/16 59	16 25/16 26
మే	16 76/16.76	16 41/16.42
జూలై	16.81/16 82	16.50/16.50
అక్టోబరు	16.96/16.96	16.56/16 56
మధ్యరకము హాజరు	17 07	16.72

December (Highest) 16 57 at 11.04
" (Lowest) 16 25 at 15.00

న్యూయార్కు మారకము

న్యూయార్కు, అక్టోబరు 20:—

వెనకటి ముగింపు నేటి ముగింపు

టి టి. న్యూయార్కు ల మీద 4.03¾ 4.03¾

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, అక్టోబరు 20

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు వేళకు ధరలీ క్రిందివిధముగా ఉన్నవి:—

	రూ. అ. పై
బ్రోచ్ (క్రొత్త ఏప్రిల్-మే 1942)	221-4
ఉప్రా (డిసెంబరు-జనవరి)	178 8 0
" (మార్చి-1942)	172 8-0
బెంగాల్ (డిసెంబరు-జనవరి)	140 8-0
" (మార్చి-1942)	142-0-0
" " అత్యుత్కృష్టధర	222 8-0
" " అత్యల్పధర	220-4-0

దూదిధర నిలుకడలో ప్రారంభమై తరువాతి కొంత అస్థిరంగానుండి గిరాకి లేక పోవుటవల్ల మందంగా ముగింపువేళకు తక్కువలో నిలుకడతో నుండెను.

బొంబాయి పంటలు

బొంబాయి, అక్టోబరు 20:—

గోధుమలు	(మే)	రూ 6-9-6
అవిశెగింజలు	(మే)	రూ 8-7-9

వేరుసెనగలమార్కెటు మూసివేయబడెను.

(అ. ప్రె.)

జొహాంబో రబ్బరు

జొహాంబో, అక్టోబరు 20

షీటు రబ్బరువెల చాప 56

క్రేపు 57½ సెంట్లు

శనివారంనాటి ముగింపువెలలు అవే.

సిలోనుధర్మ మార్కెటు

కొలంబో (వారాయ) రూ 33 75

కొలంబో (ప్రస్తుత సెలవు) ఔన్సు ఓ బి టన్ను 3.3) రూ. 345/00 (జామకము)

(అ. ప్రె.)

వెండి బంగారు ధరలు

చెన్నపురి, అక్టోబరు 21:—

నవరను 1-కి (టోకుధర)	28-8-6
నవరను 1-కి (చిల్లరధర)	28-9-0
మింటుబార్ గోల్డు శు॥1-కి (రెడి)	41-14-3
" " (వా)	42-1-0
గోల్డుసూసా తులము 1-కి	41-10-0
సీమవెండి తులము 100-కి (రెడి)	63-10-0
వెండి " (వాయి)	62-12-0
వెండి తులము 1-కి	0-10-0

కీ॥ శే॥ టి. ఎస్. వెంకటేశ అయ్యరు గారు

కోర్టులలో సానుభూతి ప్రకటన

చెన్నపురి, అక్టోబరు 20:—

లాకళాశాలలో న్యాయశాస్త్ర బోధకులును మద్రాసు హైకోర్టు అడ్వొకేటును అగు శ్రీ టి. ఎస్. వెంకటేశ అయ్యరు (ఎం. ఏ ఎం. ఎల్.,) గారు మొన్నరాత్రి రాయపేటలో స్వగృహమున హృదయచలన మాగిపోవుటవలన మృతి చెందినందులకు నేడు హైకోర్టు స్మాల్‌కాజెస్ కోర్టులందు సానుభూతి ప్రకటింపబడెను.

అడ్వొకేటు జనరలు అల్లాడి కృష్ణస్వామి అయ్యరుగారు న్యా. బర్న్. న్యా! హోసెల్ గార్ల ఎదుట అయ్యరుగారి మృతిని ప్రస్తావించుచూ న్యాయవాదమునకు సంబంధించిన రచనలను వారు రచించిరనియు, లాకళాశాలలో ప్రొఫెసరుగ ఉండిరనియు, బార్ కౌన్సిలు కార్యక్రమమునందు తోడ్పడుచుండిరనియు, మద్రాసు విశ్వవిద్యాలయ అభివృద్ధికి ఆయన పాటుపడుచుండెననియు, అకస్మాత్తుగ ఆయన మరణించెననియు వారి మరణమువలన న్యాయవాదవృత్తికి యెంతయో లోటు వాటిల్లెననిరి.

న్యాయమూర్తులు అడ్వొకేటు జనరలు తెలిపిన దానితో ఏకీభవించుచు వారికుటుంబమునకు సానుభూతిని తెలుపగోరిరి.

స్మాల్‌కాజెస్ కోర్టు

స్మాల్‌కాజెస్ కోర్టులో ఫుల్ బెంచి వారి ఎదుట గౌ॥ ఎం. ఎ. ఆజీం గౌ॥ ఆర్. టి. కృష్ణమాచారి, డబ్ల్యు. వి. రంగస్వామయ్యంగారల ఎదుట వెంకటేశ అయ్యరుగారి మృతికి సంతాపము తెలుపబడెను.

కీ॥ శే॥ల మరణమునకు సంతాప చిహ్నముగ, బార్ కౌన్సిలు కార్యాలయం నేడు మూయబడెను.

లా కళాశాల మూయబడుట

లాకళాశాలలో ప్రిన్సిపాల్ కె. కృష్ణమీనన్ గారు వెంకటేశ అయ్యరుగారి మరణమునకు సంతాపము తెలుపుచు ప్రసంగించిన మీదట లా కళాశాలనేటికి మూయబడెను.

లోహపు మార్కెటు

మదరాసు, అక్టోబరు 21:—

శింకుమలాముకేసులు:— డోరియా కేసులు

24 గేజి హండ్రెడు వెయిటు కట్ట	28-0-0	
26 " " బండలు	43-0-0	

పాదాకేసులు:— 26 గేజి హండ్రెడ్ వెయిటు 24 గేజి రూ 34-0-0
" 26 గేజి రూ 41-0-0

మెటల్ షీట్సు గుండ్రనివి యం.యస్.

చదరమైనవి (హండ్రెడ్ వెయిట్)		
పలం. యస్. గుండ్రనివి 3/16	31-0-0	
1/4	27-8-0	5/16 27-0-0
3/8 టు 1	26-0-0	1/2" టు 1" 27-0-0

కడ్డీలు వివిధ సైజులవి హండ్రెడ్వెయిటుకు 22-0-0 రూపాయలనుండి 30-0-0 రూపాయల వరకు.

స్వీడిష్‌కడ్డీలు ¼" టు ½" × 1"టు3" 36-0-0
ఆక్సిల్ కడ్డీలు 1½" నుండి 2 32-0-0

(ఉక్కు-రేకులు బారువెల)

(ధరలు నూటికి ప్రకారం)

¼" × 2" × 2" రేకులు		బా. 1-కి	29-0-0
3 రేకులు	31-0-0,	4 రేకులు	30-8-0
5 రేకులు	31-0-0,	6 రేకులు	32-0-0
7 రేకులు	32-0-0	8 "	33-0-0
9 రేకులు	33-0-0	10 "	34-0-0
11	34-0-0	12 రేకులు	35-0-0
13 రేకులు	36-0-0		

యం. యస్. రేకులు (హండ్రెడ్ వెయిటు) 3/16" టు ⅜" 38-0-0

యం. యస్. పీపాకట్లు 1/16" × 1" టు 2" 32-0-0

" ⅛ × 1టు 1¾" 30-0-0

యం. యస్. కోణములు

" ¾" 35-0-0 3/16" 34-0-0
" ¼" టు ½" 34-0-0

పేరుసెనగలు

చెన్నపురి, అక్టోబరు 21:—

(531 పౌండ్ బాగ్ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

మెషీన్ పప్పు ఆఫీసుధరలు	28-10-0	29-12-0

స్థానిక రకం

పేరుసెనగసూసె (ఇంగ్లీషుకాండి 500పౌనులు కలది 1-కి) బెల్ పెద్దరకం	64/-	65/-
బోల్డర్	65-0-0	66-0-0
పెంకాయసూసె కాండి పెజాంగ్ 500 పౌనులది బెల్ కొలాంబో	76/8	77-0-0
ఆముదము (మిల్ డెలివరీ) ఎక్సుపెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు కలది 1 కు॥ ఆ. 60 0 కి.		

భత్తెరా ధరలు

ప్యాలీ		28-12-9
కాన్పూరు	28-4-9	28-8-9
ఉయ్యూరు		28-2-9
సామర్లకోట		స్టాకులేదు

మదరాసు రేడియో

(22-10-1941)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మీటర్లు) ఉదయం: 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు 7-50 గం. వర్తమాన విషయాలగూర్చి సంభాషణ లేదా ఏ. ఐ. ఆర్. నాట్యసంగీతం. 8-0 గం. మల్లీపెల్లి రికార్డులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. శ్రీ శర్మదేవి యల్. సుబ్రహ్మణ్యశాస్త్రి (వీణ) 9-0 గం ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నము: 1-0 గం. శ్రీ శర్మదేవి యల్, సుబ్రహ్మణ్యశాస్త్రి (వీణ) 1-30 గం. ఆంగ్లమున వార్తలు 1-35 గం. శ్రీమతులు జ్ఞానమరి సుందరి (గాత్రం) 2-0 గం. తమిళమున వార్తలు 2 5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. హైస్కూళ్లకై ప్రసారం. 2-40 గం. ఫిలింపాటల రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. పిల్లల విద్యావిషయిక ప్రసారం (ఇంగ్లీషు) 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5-0 గం. శ్రీ వి. గంగాధరం పిళ్లై (నాగస్వరం) 5-45 గం. శ్రీమతులు జ్ఞానమరి సుందరి (గాత్రం) 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీ సి. యస్. కృష్ణఅయ్యరు (గాత్రం) 6-35 గం. శ్రీ వి. గంగాధరం పిళ్లై (నాగస్వరం) 7-0 గం. తమిళ ప్రసంగం. (వా. రా.) 7-25 గం. వాణిజ్య వార్తలు. 7-30 గం, తెలుగులో వార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. శ్రీ సి. యస్. కృష్ణఅయ్యరు (గాత్రం) 8-30 గం. "విరాగి" తెలుగు నాటకం. 8-45 గం. శ్రీ పద్మనాభభాగవతులు (ఫిడేలు) 9-0 గం. ఫ్రెంచులో నాజీలభయం ఆహార కొరతగూర్చి ఆంగ్లమున రెవరెండు బాలంగారి ప్రసంగం. 9-10 గం. గ్రామఫోను రికార్డులు. 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు 9 20 ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. యుద్ధవార్తల విమర్శ (బి. బి. సి. ప్రసారం), 10-0 గం. యూరోపియను సంగీతం. 10-30 ముగింపు.

(41.27 మీటర్లు.) సాయంకాలము 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలో వలె. 5-45 గం విరామం

(60.98 మీటర్లు) సా. 6-0 గం. నుండి 6-5 గం. వరకు 211 మీటర్లలో వలె. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం (తెలుగు) 6-35 గం. కన్నడమున వార్తలు. 6-45 గం. నుండి 7-45 గం. వరకు 211 మీటర్లలో వలె. 7-45 గం. శ్రీమతి టి సూర్యకుమారి రికార్డులు. 8-0 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలో వలె. 9-30 గం. తెలుగులో రుక్మిణీకళ్యాణ కాలక్షేపం (శ్రీ కే. భానుమతి భాగవతులు) 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లిస్టేషను

1-వ ప్రసారం. (396మీటర్లు.) ఉదయము: 7-30 గం. సంగీతం. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ వి.కృష్ణమూర్తి భాగవతులు (గాత్రం) 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. గ్రామఫోను రికార్డులు 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారము. మధ్యా: 1-0 గం. ఫిలింపాటల రికార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ వి. కృష్ణమూర్తి భాగవతులు (గాత్రం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. విద్యావిషయిక ప్రసారం. 2-30 గం. ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం: 5-0 గం శ్రీ బి. కే. పద్మనాభరావు (గాత్రం) 5-45 గం. సంగీతపాఠం. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం. 6 30 గం. శ్రీమతి టి. ఆర్. నవనీతం (మురళి) 7-0 గం. ఊరుదూలో ప్రసంగం. (ఎ. కే. మధ్వదీన్) 7-10 గం. కే. యం. దావుద్ రికార్డులు. 7-15 గం. చర్చిలు-రూజువెల్టు ప్రకటనగూర్చి సంభాషణ-శ్రీ దివి బి ఏ నరసింహాచారియార్. 7-30 గం. ప్రకటనలు, రికార్డులు 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. శ్రీ బి. కే. పద్మనాభరావు (గాత్రం) 8-30 గం. శ్రీమతి టి.ఆర్. నవనీతం (మురళి) 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. యుద్ధవార్తలవిమర్శ. (బి. బి.సి. ప్రసారం.) 10-0 గం. ముగింపు.

అంతర్రాష్ట్రీయ క్రికెటు

మైసూరు, హైదరాబాదుజట్ల మధ్య పోటీ

బెంగ్లూరు, అక్టోబరు 20:—

అంజీట్రోఫీకి గాను జరుపబడే అంతర్రాష్ట్రీయ క్రికెటు పందెములందు దక్షిణ మండలమున మైసూరు హైదరాబాదుజట్ల మధ్య పోటీ బెంగ్లూరులో నవంబరు 29, 30 డిసెంబరు 1 తేదీలందు జరుగుటకు నిర్ణయింపబడినది. (అ. ప్రె.)

వెంకటగిరి మనోవృత్తి దావా

ప్రీవీ కౌన్సిలులో రాజాగారి గెలుపు

మద్రాసు హైకోర్టు తీర్పుపై అప్పీలు ఫలితం

చెన్నపురి, అక్టోబరు 20:—

వెంకటగిరి మనోవృత్తి దావాలో మద్రాసు హైకోర్టువారిచ్చిన తీర్పునత్రోసివేయగా, వెంకటగిరి రాజాగారు దాఖలు చేసిన అప్పీలుకు ప్రీవీ కౌన్సిలువారు అనుమతించుచు తీర్పు నిచ్చిరని లండనునుండి వచ్చిన కేబిల్ వల్ల తెలియుచున్నది.

గతించిన రాజా వేణుగోపాల్‌గారి దాసీ పుత్రులిద్దరు భరణమునకై వెంకటగిరి సంస్థానమువారిమీద దావావేశా సెల్లూరుకోర్టు సబ్ జడ్జి గతించిన రాజాగారు సోదరుల మధ్య వ్రాసుకొనబడిన సెటిల్ మెంటు డీడును పురస్కరించుకొని వెయ్యిరూపాయలు రాజాగారు భరణమిచ్చుకొనవలెనని తీర్పునివ్వగా, వెంకటగిరి రాజాగారు హైకోర్టుకు అప్పీలుచేసిరి. హైకోర్టువారు సెటిల్‌మెంటులు సందర్భమున క్రింద్ వారితో భిన్నాభిప్రాయమును తెలుపుచు హిందూ లాప్రకారం రాజాగారు రూ 500 భరణము నిచ్చుకొనవలెనని తీర్పు నిచ్చిరి హైకోర్టులో, అప్పెలెంటు తరపున సర్ తేజ్ బహదూర్ సప్రూ గారు మరి రెస్పాండెంట్ల తరపున కీ॥ శే॥ శ్రీమాన్ ఎస్. శ్రీనివాస అయ్యంగారును వాదించియుండిరి. హైకోర్టువారి తీర్పుపై వెంకటగిరి రాజాగారు ప్రీవీకౌన్సిలుకు అప్పీలు చేయగా హైకోర్టువారి తీర్పును త్రోసివేయుటగూ, రాజాగారి అప్పీలుకు ప్రీవీకౌన్సిలు వారంగీకరించిరి.

రాజాగారి తరపు అడ్వొకేటు శ్రీ వి. వి. రాజమన్నార్ గారికి కేబిల్ వచ్చినది

క్రొత్త అడ్వొకేట్లు

చెన్నపురి, అక్టోబరు 20:—

న్యా॥ బర్న్, న్యా॥ హోసెల్ గార్ల ఎదుట టి. వనమాలి, కె. శ్రీరామమూర్తి గారలు మద్రాసు హైకోర్టు అడ్వొకేట్లుగ నేడు చేర్చుకొనబడిరి.

ఐర్లెండుకు యుద్ధోపద్రవము

డీవెలరాగారి హెచ్చరిక

డబ్లిను, అక్టోబర్ 19:—

నెస్ఫర్డులో ఎయిరు (దక్షిణ ఐర్లెండు) అధ్యక్షులను డీవెలరాగా రిట్లుపన్నగించిరి:—

"తమకు తటస్థింపనున్న ఉపద్రవమున పరిపక్వ ప్రజలు పరిగణ నర్హించుటలేదు తమదేశము యుద్ధములో చిక్కుపడి పోవుటకు ఇప్పుడు చాలా అవకాశ మున్నది. అప్పుడప్పుడు యుద్ధసన్నాహములు చేయుచున్నాము. ఇది చాలదు. అహోరాత్రములు పాటుపడవలెను.

మన సైన్యములో యుద్ధ సమయమున ఉండవలసినంతమంది లేరు. కాబట్టి యువకులు సైన్యములో చేరవలెను. ఇంతకు ముందెన్నడును అనుభవించనంత గొప్ప కష్టములను మన మనుభవింపవలసి వచ్చును."

గవర్నమెంటు టెక్నికలజీ స్కూలు

ఆంధ్రవిద్యార్థుల సంఘం

పై సంఘపు ప్రారంభోత్సవ రేపు 22 వ తేదీ సాయం 5 గం. స్కూలు హాలులో ప్రిన్సిపాలు శ్రీ. యం. జగన్నాథన్ గారి అధ్యక్షతను జరుగును. భారత సేవా సంఘ కార్యదర్శి శ్రీ. ఆర్. సూర్యనారాయణరావు గారు ప్రారంభోపన్యాస మొసగెదరు.

సన్మానసభ

విడుదలైన సత్యాగ్రహి, చెంగల్పట్టు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ. ఇ. వేణుగోపాల రెడ్డిగారి గౌరవార్థ మొసగేందుకు గురువారం 23 వ తేదీ మధ్యా 3 గం. మింటోరోడులో నొక బహిరంగసభ జరుగును. శ్రీయుతులు సి యన్. ముత్తురంగ మొదల్యార్లు, యం. భక్తవత్సలం, సి. యస్. నారాయణస్వామి, యస్. నారాయణమూర్తిగార్లు మున్నగువారు ప్రస్తుత రాజకీయ స్థితిగూర్చి ఉపన్యసింతురు.

ఉచిత శల్యచికిత్స

బెజవాడ, అక్టోబరు 17:—

ఆయుర్వేద అష్టాంగములలో నొకటగు శల్యచికిత్స అభివృద్ధి చేయుటకై బెజవాడ యండలి శ్రీ రామమోహన ఆయుర్వేదధర్మ వైద్యశాలవారు నిశ్చయించుకొని ఆశాఖను వల్లుచు గ్రామస్థులు ఈ చికిత్సలో గొప్ప పేరు వడిన పేనర్తత్స సింగరాజు గారిని శస్త్రచికిత్సకులగ నియమించిరనియు, శల్యచికిత్స ఉచితముగ ఇవ్వబడునని యు వైద్యశాలాధికారులు వ్రాయుచున్నారు.

మదరాసు నగరపాలన

సభ్యుల కమర్చకమిషనరు జబాబు

మదరాసు, అక్టోబరు 21:—

మదరాసు కార్పొరేషను సాధారణసమావేశము నిన్న జరిగినప్పుడు సభ్యులు 1939-40 పరిపాలనా నివేదికను, ఆరోగ్యశాఖ నివేదికను విమర్శించిరి. కమిషనరు బదులు చెప్పెను. సభ్యులు చాల తక్కువగ వచ్చిరి.

ఇంట్లు కట్టుకొనుటకు ప్లానులు పంపగా కార్పొరేషనువారు లోపాలేమిగో చూచి సండా తిరుగగొట్టుచున్నారనియు, పేదవారి గూడెములను ప్రభుత్వంవారు పునర్భవము స్థితిలో నుంచుటలే దనియు, పకీరుస్వామిపిళ్లెగారు ఫిర్యాదుచేసిరి. టవున్ ప్లానింగు స్కీములకు ధనము ప్రత్యేకించలేదనుని ఆడిగిరి.

కార్పొరేషను వివిధ శాఖలు కలిసి పనిచేయుటలేదని ఆల్బర్టుజేసుదాసనుగారనిరి.

డా॥ కృష్ణరావుగారు స్టాండింగు కమిటీలు కావాలని పని ఆలశ్యంచేయుట లేదనియు వారికి కావలసిన సమాచారం కార్పొరేషను ఉద్యోగులు, సకాలమున యిచ్చుట లేదనియు చెప్పిరి.

రోడ్లు ఎక్కువ అభివృద్ధి చేయవలెనియు, ఇంప్రువుమెంటు ట్రస్టు యేర్పాటు చేసి, పెదబుణం చేస్తేగాని మురికివాడలు బాగుపడవనియు తెలిపిరి. లెబరు మెంటు (అభివృద్ధి పన్ను) పన్ను కూడా ఇంప్రువుమెంటు ట్రస్టే వసూలు చేయాలదనిరి హామీదుఖానుగారు డా॥ కృష్ణరావుగారి అభిప్రాయములతో ఏకీభవించిరి.

కమిషనరు జబాబు

కమిషనరు పుల్లారెడ్డిగారు చర్చకు బదులు చెప్పుచు, తాను యీ ఒక్క ఏడాదిలో మదరాసును నందనవనంగా మార్చివేసిరని చెప్పుటలేదనిరి. పనులు ఆలశ్యమగుటకు కారణం, కార్యనిర్వహణభారం ముగ్గురిపైమందని తాను చెప్పినపుడు, తనబాధ్యతకిక్కిన యిద్దరిపై త్రోసివేయు నుద్దేశముతో చెప్పలేదనియు, తమపని ఎందుకుకాలేదని నగరవాసులు శతాయించినపుడు వారికి జవాబుగ చెప్పితిననియు నుడివిరి. ప్రభుత్వంవారు ఔదార్యంచూపి మరికొన్ని పన్నులరాబడి కార్పొరేషనువారికి విడిచిపెట్టెదరేమో నని పన్నుల గూర్చి అప్రకారం వ్రాసితినని.

కార్మికులకు కరువు అలవెన్సుక్రింద రూ 3 లక్షలు యిస్తున్నాం. ఇంకా యెక్కువ యివ్వాలంటే క్రొత్తపన్నులు విధించవలసియుండును. అది అందరికి యిష్టముండదు. కార్మికులకు ఎంతవరకు సౌకర్యములు చేయగలమో అంతా చేసితిమనిరి. రోడ్లుమరమ్మతు పనియెక్కువ శ్రద్ధతో జరుగుచున్నదనియు, బొంబాయి కలకత్తాలంతే గొప్ప కార్పొరేషను మనదికాకపోయిన, వాటికన్న ఎక్కువ మెళ్లరోడ్లుగలవనియో, చాలరోడ్లు భూళీ తీసుకొనా చేయవలసిన అవసరముండనియు చెప్పిరి. రోడ్లస్థలం ఇండ్లయజమానులు క్రమించుకొనుడానికి చేయు ఉద్యోగిని ప్రత్యేకంగా నియమించాలనిరి.

మురికివాడేముల అభివృద్ధికి ఒక ప్లానులేదు. ఆ పని ఒక్క ఏడాదిలో జరుగదు ఇంప్రువుమెంటు ట్రస్టు స్థాపిస్తేకాని ఈ పని పూర్తిగ జరుగదు. మదరాసులో 142 మురికివాడేములుగలవు. వాటన్నింటిని బాగుపరచాలంటే, క్రొత్తవిధానం అనుసరించాలి.

ఇప్పుడు కట్టినట్లు యిండ్లుకట్టి అద్దెకు యిచ్చినచో పేదవారికి యిచ్చుటకు వీలు లేదు. చవుకగా కట్టించాలి. నగర పరిసర ప్రాంతాలను అభివృద్ధిచేసి అక్కడికి చవుకగా నాయే రాష్ట్రములు చేయాలి ప్రైవేటు మార్కెటులు పరిశుభ్రంగా లేనపుడు వాటిని లైసెన్సు రద్దుచేసి నిలిపివేయుట అంత సులభమయిన పరిష్కారమనియు, శరణాలయం ఒకటి కట్టించి ముష్టివారినందుంచి, పిల్లలలో వారి చికాపులేకుండా చేయాలి, అవిషయం స్టాండింగు కమిటీవారాలోచించుచున్నారనిరి.

"నగరవాసులకు మంచిపాలు సప్లయి చేయించాలంటే ముందుగ నగరంలోనున్న ఆవులన్నింటిని బయటకు పంపించాలి. అందరికి కావలసినన్ని పాలు తెప్పించి విక్రయించే ప్రాచీ కార్పొరేషనువారే వహించాలి. దానికెంతో సిబ్బంది యుండాలి. ట్రాములు, ఎలక్ట్రికు సప్లయి అన్ని ప్రజోపయుక్తమగు పనులు కూడ కార్పొరేషనే నిర్వహించుటమంచిది. కాని అందుగల కష్టాలన్ని ముందుగ గమనించవలసి యుండును."

రిపోర్టులను ప్రభుత్వానికి పంపించాలను అబ్దుల్ హమీదుఖానుగారి తీర్మానం అంగీకరించబడెను. సభ ముగిసెను.

దివి తాలూకా ప్రథమ ఆంధ్రమహాసభ

దివి కాలూకా ప్రథమ ఆంధ్ర మహాసభ ది 26-10-41 తేది ఆదివారము కోసూరు గ్రామములో జరుగును. సభాధ్యక్షతవహించుటకు శ్రీ పేసల మర్లు రామచంద్రరావు పంతులు యం. ఎ. బి. యల్. గారు అంగీకరించిరి. (జ. వి.)

ఉచితము

నెలకు రూ 525 లు సంపాదించుకొనుడు.

మీరు నెలకు రూ. 525/- లు సంపాదించుకొనవలెనన్నచో రంగు, ప్రకాశము పోని మా నూ గోల్డు ఆభరణముల యేజన్సీని నేడే తీసికొనుడు. ఇది గీటురాతిపై మంచిబంగారమువలె నంతి మచలు బంగారముతో కల్పుటకు వీలగును. అన్నిరకము లైన ఆభరణములు తయారుచేయబడి మావద్ద స్టాకు చేయబడినవి. రూ. 30/-లు విలువగల, ఒకజత చెవిపోగులు, 2 జతల ఫాన్సీగాజులు, రెండు కొత్తరకపు ఉంగరములు, ఒక అందమైన పతకము 6 తు॥లు నూ గోల్డును రూ.5/8/-. శాంపిలు ఖరీదునకు పంపబడును. శ్రద్ధగా పనిచేయువారలకు అన్ని సౌకర్యములు యివ్వబడును. ఆభరణముల పూర్తి క్యాటలాగు, ఏజన్సీ షరతులు ఉచితముగా పంపబడును. మోసపోకుండ నుండుటకు, ఆభరణముల శాంపిలుపెట్టునకు యేజన్సీషరతులకు నేడే వ్రాయుడు.

THE NU GOLD WORKS, LTD.,
(A. P.) 71, The Mall, LAHORE- (2-133)

ఉచితము! ఉచితము!! ఉచితము!!!

రు. 25000/-వెలగల చేతిగడియారములు అద్భుతమైన కండ్లజోళ్లు ఉచితబహుమతులుగా పంచబడును. మా "నారీజిత్ మాత్రలు" మంచి ధాతుపుష్టి నొసంగి విద్యుచ్ఛక్తివలె పనిచేయును. ఒక మాత్ర సేవించినంతనే దీనిప్రభావము తెలియగలదు. ఖరీదు పెట్టె రు 2/8/- పోస్టేజి వేరు. ఇండియాలో 2 పెట్టెలు ఒకేసారి కొన్నచో పోస్టేజిఉచితం. గుణమివ్వనిచో ఖరీదు వాపసుచేయబడును. దీనిని విశేషముగా ప్రచారమొనర్చుటకుగాను ఈఔషధముతోపాటు ఒక ఫ్యాన్సీరిస్టువాచి, అద్భుతమైన కళ్లజోడు ఉచితముగా యివ్వబడును. బొమ్మలు యితరసమయములలో ఒకవిధముగాను యీ కళ్లజోడును ధరించి చూచినచో మరియొకవిధముగాను కనబడును.

NARI JIT KARYALIA (A.P.M.)
Block No. 5, Jullunder City. (Punjab.)

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టు కట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగాపోవును. చెవిటివారు స్వచ్ఛముగావిందురు. చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తిచెవుడైనను, తీరని చెవుడైనను, జ్వరములవలన గాని, నరములబలహీనతవలనగాని గొంతునసవలన గాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్ల గాని కలిగిన చెవుడైనను అనుమానము లేకుండ మానును, చీముకారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును. ఈఔషధముచే వేనకవేలు చెవిటివారు బాగుగా వినగల్గుచున్నారు ధర రు. 5 పోస్టేజి అ. 9.

ఏజంట్లు:—అప్పా అండు కంపెనీ, 286, చైనాబజారు రోడ్డు, మద్రాసు.

మదరాసు బసుసమ్మెకట్టు

విచారణీయాంశములు

మార్చుట

కార్మికులు విచారణకు అంగీకరించుట

మదరాసు, అక్టోబరు 21:—

మదరాసు డ్రైవరులసంఘంవారు బసుసమ్మెకట్టు విషయమున ప్రభుత్వంవారు నియమింపదలచిన జడ్జి విచారణకు అంగీకరించిరి. పనివారిప్రతినిధులు ఉటకమండలంవెళ్లి గవర్నరుగారిని దర్శించిన ఫలితంగా యీ నిర్ణయం జరిగెను.

ప్రభుత్వంవారు కూడ జడ్జిగారు విచారింపవలసిన విషయాలు యిరివరకు నిర్ణయించిన వాటిని మార్చిరి. లేబరు కమిషనరు నిర్ణయమును బసుయజమానులు "సామాన్యంగా" అనుసరించిరా లేదా యని జడ్జి విచారింపవలసినదిగ యిరివరకు నిర్ణయించబడెను. సామాన్యంగాగాక "పూర్తిగా" అనుసరించిరాలేదాయని యిపుడు సవరించిరి. కార్మికులకు అనుకూలంగా తీర్పు వచ్చినచో, పనివారికి నష్టపరిహారం ఎంత యివ్వాలో విచారణచేసిన జడ్జిగారే నిర్ణయించాలని యిపుడు సూచింపబడెను. దౌర్జన్యసేరానికి శిక్షింపబడినవారుగూడ, సందర్భాలన్ని యోచించిన పిదప తిరిగి పనిలో చేర్చుకోబడవచ్చునాయని విచారింపబడును.

లేబరుకమిషనరు యీ విచారణలో ఒక పార్టీగా నుండును. పల్లికు ప్రాసిక్యూటరు అతని తరపు వాదించును. ప్రభుత్వంవారు ఒకవారంలోగా పరిష్కర్తనను నియమింతురు.

సమ్మెదారులకు ప్రభుత్వంవారు ధనసహాయం చేయాలను విన్నపమును టి. జి. రూధరుఫర్డుగారు సానుభూతితో విచారించిరి.

అట్టే ఖర్చు ఆలశ్యంలేనిమరతుపై కార్మికులు జడ్జి విచారణకు అంగీకరించవలెననియు పరిష్కర్తయగు జడ్జి అన్యాయం చేయడని తాను నమ్ముచున్నాననియు, సి. రాజగోపాలాచారిగారు టి. ఎస్. రామానుజం అను ఒక కార్మికునకు లేఖలో సలహాచేసిరి.



జమ్మివెంకటరమణయ్యగారి
లివర్ క్యూరు

బిడ్డల లివర్ & స్పీన్ వ్యాధులకు, 'లివర్ క్యూరు' మాత్రమే నిశ్చయనివారిగ అని, ప్రసిద్ధి గాంచిన డాక్టర్లు అంగీకరించి యున్నారు. గత 36 సం॥ లోను ఈసుధ నిశ్శేషమయి, అనేకవేల బిడ్డలను ఈవ్యాధినుండి రక్షించినది.
అపాయకరమైన సరకు మందుల

సోవియటు క్రొత్త రాజధాని పట్నం

ఆంధ్రపత్రిక

ఈశ్వర్సు, రత్నపురుష లేహ్యము
నరముల బలహీనత, నిస్సత్తువ, మలబద్ధము తగ్గించి, బలము, రక్తము, కండ పుష్టి, యౌవనము, తేజస్సు నిచ్చు బలప్రవర్ధకమగు దివ్యమైన టానికు.
ఈశ్వరఫార్మసీ, పి. బి. 127. మద్రాసు.

క్రుళ్ళిపోవు వస్తువులు, అమూల్యమైన సామానులు భద్రముగా అందించబడును

కొన్ని వస్తువులను భూమార్గము ద్వారా పంపుటకు వీలుండదు. సిలోన్ నుండి మనోహరమైన వాసన గల పుష్పములు, మధురమైన బొంబాయి మామిడిపండ్లు వాయుమార్గముగా రాకున్న మీ జీవితమునకు శాంతిగాను, సౌఖ్యముగాని యుండదు.

అత్యావశ్యకమైన కొన్ని ప్రాణాధార వస్తువులు ఎంత త్వరగా వచ్చిన అంతేమంచిది. ప్రాణమును రక్షించుటకు మందులు, ఎక్స్‌రే సామానులు తక్కువలో రావలయును. కొన్ని అమూల్యములైన వస్తువులను వాయుమార్గముగ సంపవలెను. తిక్కణనిదుదలకు ఫిల్ములు, పరదేశమునందుండు స్నేహితులకు వార్తాపత్రికలు, ప్రత్తి, బియ్యము, పొగాకు నమూనాలు వీటిని విమానద్వారా పంపవలెను.

మీ స్వాధీనమునందున్న కొన్ని వస్తువులను విమానముద్వారా పంపకోరెదరు. మీ ముద్దులపుక్కలను ఇతరులకంటె తప్పక పంపరు. బంగారు, నగలు, విలువయైన పత్రములను ఎట్టి ఆలోచనలేకయే విమానము ద్వారా పంపవచ్చును.

విలువగల యితర సామానులు

రూపాయలనోట్లు, బంగారునాణ్యములు, గ్రామఫోన్ ప్లేట్లు, మోటారుభాగములు, రేడియో భాగములు.

తాతా ఏర్ లైన్సు
తాతా సన్స్ లిమిటెడ్.

ఆకాశమార్గపువిమానప్రయాణకాలము
మొదటి మార్గము:—(దక్షిణభాగము)
వారమున కిరుప్రక్కల 4 సర్వీసులు.



1 వ మార్గము:— (ఉత్తరభాగము)
బొంబాయి, అహమ్మదాబాద్, భుజ్, కరాచి. ఆకాశమార్గపు విమానప్రయాణకాలము 8½ గం॥ లు. వారమునకు ఇరుప్రక్కల 4 సర్వీసులు.
బొంబాయి, కరాచి, ఢిల్లీలలోని తాతా ఏర్‌లైన్సు ఆఫీసులలో గాని, ఇతర విమాన స్టేషనులలో గాని, అన్నిచోట్ల నుండు టికింగు ఏజంట్లవల్ల గాని మీ పాస్సేజ్లు అంగీకరించబడును. స్టీమరు పంపుటకు ప్యాకింగు చేయుటకు, వాటిని జోడించుటకు ఏర్పాట్లు చేయబడును.

భారతదేశములో
విమాన మార్గముగా
వస్తువులను పంపుట
బాలలాభదాయకమైనది

ఆర్షరసాయనశాల
ముక్త్యాల (కృష్ణా)
మాప్రసిద్ధౌషధములనుఒకసారివాడియాదుడు:
1. అభ్రకభస్మము(అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (సర్వమేహములకు సంజీవి)
5. క్షీరబలాతైలము (వాతరోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారదోలును)
ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరుకును. స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరములద్వారాగాని ఫలహా పొందవచ్చును.
Consutting Physician:—
ఆయుర్వేదభూషణ సెం. 6.
వేటూరి శంకరశాస్త్రి, ఎ.ఎం.ఎస్.

శ్రీ ఈ. వేణుగోపాలు రెడ్డిగారి
విడుదల

నగరి, అక్టోబరు 19:—
చెంగల్పట్టుజిల్లా కాంగ్రెసుకమిటీ అధ్యక్షులును, చెంగల్పట్టు జిల్లాబోర్డు సభ్యులును అగు శ్రీ ఈ. వేణుగోపాలు రెడ్డిగారు నిన్నటిరోజు బళ్లారి ఆలిపురం జైలునుండి విడుదలకాబడిరి. (ఉ. వి.)

జపాను : అమెరికా

క్రొత్తప్రధాని టోజోగారి ప్రకటన

ప్రజాస్వామికములకు హెచ్చరిక

అమెరికాకు జపాను ఉఖరుషరతులు?

ఆస్ట్రేలియా అమెరికా సహకారము

టోకియో, అక్టోబర్ 20:—

జపానును నాలుగువైపులనుండి చుట్టివేసి దాని కదలికను అరికట్టుటకు ప్రజాస్వామికములు ప్రయత్నించుచున్నవని జపాను క్రొత్తప్రధాని టోజోగారు రాజోపించి ఆ ప్రయత్నమును నిరోధించుటకు జపాను పూనుకొనునని చెప్పిరి.

లండను, అక్టోబరు 20:—

కనీసము ఏ మరతులకు అమెరికా సంయుక్తరాష్ట్రములు ఒప్పుకొనిన, ఒడంబడిక కుదురుట కవకాశముండునో జపాను క్రొత్త మంత్రివర్గము తెలుపుననియు, ఆ మరతులు కొప్పుకొననిచో ఆ దేశంతో రాయబారములను బాలిచుననియు జపానులో పత్రికల, అనధికారుల ఏకాభిప్రాయమై యున్నది.

కాన్బరా, అక్టోబరు 20:—

దూరప్రాచ్యంలో జపాను విజృంభణమును ఎదుర్కొనుట విషయమున అమెరికా సంయుక్తరాష్ట్రములు ఆస్ట్రేలియాతో సహకారము చేయుచున్నందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వ ప్రతికూలపక్ష నాయకులగు ఫాడెనుగారు సంతసము తెలిపిరి.

జపానుప్రధాని ప్రకటన

టోకియో, అక్టోబరు 20:—

జపాను క్రొత్తప్రధానిగారు యుద్ధ మంత్రి వర్గమున కిట్లు సందేశము పంపిరి:—

"జపానుకు చావో బ్రతుకో నిర్ణయమగు సమయము వచ్చినది. ఇట్టి విషమస్థితిని ఎదుర్కొనుటకుగాను ఎట్టి త్యాగమునకైనను వెనుదీయరాదు. ఇతర దేశములు కొన్ని జపానుకు చుట్టుప్రక్కల నున్న స్థలములను ఆక్రమించి జపాను కదులుటకు మెదలుటకు వీలులేకుండ చేయుచున్నవి. గనుక ఆ ప్రయత్నమును భగ్నపరచుటకుగాను జపాను ప్రజలును సైన్యమును ఏకము కావలెను. అతి విషమఘట్టమున ప్రధాని పదవిని స్వీకరించి జపానుసైన్యమును నడిపించుబాధ్యత నాపై పడినది ఆ బాధ్యతను నిర్వర్తించగలను."

అమెరికాకు జపాను షరతులు

ఒడంబడికకు తన కనీసపు మరతులు జపాను తెలిపి వాటికి అమెరికా సంయుక్తరాష్ట్రము లొప్పుకొనునా ఒప్పుకొనదా అని వెంటనే తెలియగోరుననియు ఒప్పుకొననిచో రాయబారములు ముగించుననియు జపాను పత్రికలేకగ్రీవముగా అభిప్రాయపడుచున్నవి. అనధికారప్రముఖులందరుగూడ ఇట్లే చెప్పుచున్నారు.

దేశపరిపాలనలో మార్పులు

యుద్ధశాఖతోపాటు దేశీయాంగశాఖను గూడ ప్రధానియగు టోజోగారు నిర్వహించుచున్నారు. దేశీయాంగశాఖను విహించినదాదిగా వీరు కొన్నిముఖ్యమగు మార్పులు చేసిరి. టోకియోపట్టణ పోలీసుద్యోగులను చాలామందిని మార్చివేసిరి. ప్రభుత్వాధికారము చెలాయించు ముఖ్యోద్యోగులుగా తన కిష్టమువచ్చినవారిని నియమించినగాని తమ యితరకార్యక్రమములు సఫలంచవని వారికి తోచెను.

చిల్లరమంత్రులు

జపానుమంత్రివర్గములో ఒక్కొకమారు చిల్లరమంత్రులే ఎక్కువ పుట్టుకుబడి గలిగియుందురు. ఈచిల్లరమంత్రులలో ప్రచార సంస్థకు అధిపతి మసయూకీటానీగారు. టానిగారు వెనుక సహాయదేశాంగమంత్రిగా పనిచేసినవారు. ఫ్రాన్సులో జపాను రాయబారిగా వీరిని నియమింపగా ఫ్రాన్సు ప్రభుత్వము ఆ నియామకమునకు ఒప్పుకొనలేదు. చాలారోజులు వీరు వైనా యూరోపు అమెరికాలలో నుండిరి.

చిల్లరమంత్రులు మిగతవారు, హోషింగు, మోరియూనా సుజుకీగార్లు, హోషింగుగారు మంత్రివర్గ కార్యదర్శి మంచూరియాలో వీరు చిరకాలానుభవము గడించిరి. మోరియూనాగారు లెజిస్లేషనుబోర్డుకు అధిపతిగా నియమింపబడిరి. ప్లానింగుబోర్డు అధ్యక్షులుగాను, ప్రత్యేకంగా ఏ శాఖమీదను అధికారములేని మంత్రిగాను టెయికీసు జుకీగారు పనిచేయుదురు. పైనలగురు చిల్లరమంత్రులే యైనప్పటికి అనేకసమయములందు ఈ చిల్లరమంత్రులే మంత్రివర్గనిర్ణయములకు చాలావరకు కారణభూతులుండిరి.

ఆస్ట్రేలియా ప్రధాని ప్రకటన

కాన్బరా, అక్టోబరు 20:—

ఆస్ట్రేలియా ప్రధాని కర్టిన్‌గారిట్లు చెప్పిరి:—

"జపాను యుద్ధమునకు పూనుకొనువరకును గూడ దూరప్రాచ్యములో క్రొత్త ఉపద్రవము లేర్పడవనియే అనుకొనెను. కాని మనకు కనబడుచున్న యుద్ధసూచనలను మనము నిర్లక్ష్యము చేయరాదు. ఏమరుపాటున ఉండరాదు. దూరప్రాచ్య పరిస్థితులు విషమముగానే యున్నవి గాని అవి ఎట్లు పర్యవసానము పొందునో ఇంకను తెలియుటలేదు. బ్రిటనుకు మన మంత్రివర్గ ప్రతినిధిగా పోవుచున్న సర్ పేజ్ ఎల్లీగారితోను అమెరికా సంయుక్తరాష్ట్రములలో ఆస్ట్రేలియన్ రాయబారితోను ఉత్తరప్రత్యుత్తరములు జరుపుచున్నాను. దూరప్రాచ్య బ్రిటిషు సర్వసేనానియగు సర్ రాబర్టుబ్రూకు బొంబాయిగారితో సంభాషించితిని. జపాన్ అమెరికా సంయుక్తరాష్ట్రముల రాయబారములు కొనసాగునని తెలియుచున్నది".

బ్రిటన్ అమెరికాసంయుక్తరాష్ట్రములు గట్టిగా బెదరించుచో జపాన్ వెనుకకు తగ్గవచ్చునను అభిప్రాయమును ఆస్ట్రేలియన్ పత్రికయగు హెరాల్డు వెల్లడించుచున్నది. జపాన్ దేశపు అన్యాయ విజృంభణమును ఎదుర్కొనుటకు సిద్ధపడిన దేశములన్నియు కలసి తమలో ఏఒక్క దేశముపై జపాన్ దాడి వెడలినను మిగతదేశములన్నియు కలసి ప్రతిఘటించునని స్పష్టము చేయవలెనని డెయిలీటెలిగ్రాఫ్ పత్రిక సలహా యిచ్చుచున్నది.

ఆస్ట్రేలియా అమెరికా సహకారము

ఆస్ట్రేలియా మాజీ ప్రధానియు, ప్రస్తుతము ప్రభుత్వ ప్రతికూలపక్ష నాయకులను అగు ఫాడెనుగారిట్లు ప్రకటన చేసిరి:—

"దూరప్రాచ్యములో జపాను చర్యలకు ప్రతిచర్యలములపరచు విషయమున ఆస్ట్రేలియా అమెరికా సంయుక్తరాష్ట్రములు లల్యంత సహకారభావముతో ప్రవర్తించుచున్నవి. ఈవిషయమున అమెరికాసంయుక్తరాష్ట్రము లనుసరించుచున్న విధానము ఆస్ట్రేలియాకు ఎంతో ప్రోత్సాహజనకముగా నున్నది.

ఆస్ట్రేలియా శాంతినే వాంఛించుచున్నది కాని యుద్ధమువచ్చుచో చలించకుండ పోరాడగలదు. ఆస్ట్రేలియా స్వరక్షణకును, బ్రిటిషు సామ్రాజ్య రక్షణకును మన ప్రస్తుత మంత్రివర్గము తీసికొను చర్యలను మేము హృదయపూర్వకముగా అమోదించుచున్నాము. ఆస్ట్రేలియా తన యుద్ధసన్నాహములను ఏమాత్రము నడలించగూడదు. యుద్ధ సామగ్రి ఉత్పత్తిని అధికపరచి యుద్ధము తటస్థించుచో మనదేశపు తీరమును సమర్పించవచ్చును కనుక తీరరక్షణకు సకలమైన ఏర్పాట్లుచేసికొని సిద్ధముగా నుండుట అవసరము."

ఆస్ట్రేలియా - న్యూజీలాండు సంప్రతింపులు

న్యూజీలాండు ఆర్థికమంత్రి నాష్‌గారు దూరప్రాచ్య బ్రిటిషు సర్వసేనానియగు పోషంగారితో మాట్లాడుటకును, ఆస్ట్రేలియాతోకలసి సమష్టిరక్షణసన్నాహములగురించివిషయమునుసరించియు చర్చించుటకును ఆస్ట్రేలియాకు పోవుచున్నారు. ఆస్ట్రేలియా - న్యూజీలాండు విమాన సర్వీసును గురించిగూడ సంభాషణలు జరుగును.

అమెరికా యుద్ధములో దిగవలెను

పాంఘే, అక్టోబరు 29:—

పాంఘేలో అమెరికను పత్రికయగు పాంఘే ఈ వినింగపోస్టు అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమున కిట్లు సలహా యిచ్చుచున్నది:—

"దూరప్రాచ్యమును యుద్ధమేఘము లావరించుచున్న కాలమయమున బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములు, ప్రపంచమునకు ముఖ్యముగా జపానుకు తమ ఉద్దేశములను స్పష్టముగా తెలియజేయవలెను. జపానును ఎదిరించుటకు సిద్ధముగానున్నట్లు వెంటనే ప్రకటించక వెనుకాడినట్లయిన ఈ రెండుదేశములు నిపరకు ఓడిపోవుట తటస్థించును. కాబట్టి తూర్పు రష్యా మీద జపాను తన సేనలను పంపుచో తాము జపానుపై యుద్ధము ప్రకటించుట నిశ్చయమని బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములు జపానుకు సందేహమున కెడమలేని రీతిగా విశదము చేయవలెను."

బ్రిటిషు పత్రికల వ్యాఖ్యలు

లండను, అక్టోబరు 21:—

ప్రతిఘటన మెక్కువగానుండునని జపానుకు భయము కలిగించుటే, క్రొత్తదేశములపై జపాను దాడి చేయకుండ నిరోధించుటకు తగిన మార్గమని బ్రిటిషు పత్రికలగు డెయిలీ టెలిగ్రాఫ్ మార్నింగుపోస్టులు వ్రాసినవి. డెయిలీ టెలిగ్రాఫ్ సంపాదకీయము:—

"బ్రిటను అమెరికా సంయుక్త రాష్ట్రములతో డచ్ ఈస్టిండీసుతో పోరుడుటకు సిద్ధపడినగాని క్రొత్త రాజ్యములపై దండెత్తుటకు వీలుండదని జపాను గ్రహించునట్లు చేయవలెను.

అమెరికా సంయుక్తరాష్ట్రములతో జపాను ఎందుకు రాయబారములు ప్రారంభించినదో అప్పటినుండి యిప్పటివరకు అర్థమగుటలేదు. అమెరికా సంయుక్తరాష్ట్రము లనులపరచిన ఆర్థిక నిర్బంధములను సడలునట్లు చేయుటయు తూర్పు ఆసియా జపానుకు సంబంధించిన ప్రాంతమని అమెరికా సంయుక్తరాష్ట్రములచేత అనిపించుటయు జపాను సంకల్పము. రాయబారములద్వారా ఈ సంకల్పము నెరవేరు ఆశ అవంతదైననను లేదని జపానుకు బాగుగా తెలిసియేయున్నది.

ఏ కారణముచేత రాయబారములు ప్రారంభించినను టోజోగారి క్రొత్త మంత్రివర్గము ఆ రాయబారములను తుద ముట్టింపలేదు. దానిని బట్టి జపాను వెంటనే దండయాత్రల ప్రారంభించుటకు సిద్ధముగా లేదని యూహింపవచ్చును. ఆకస్మికముగా రష్యా ఓడిపోవు పరిస్థితి యుదయించిన తప్ప జపాను వెంటనే విజృంభించదు.

జపాను జర్మనీలపట్ల ప్రతికూలురు అమెరికాసంయుక్త రాష్ట్రములలో హెచ్చుచున్నారు. జర్మనులు కియర్నీ అను అమెరికను డిస్ట్రాయరును ముంచినప్పటినుండియు అమెరికా సంయుక్తరాష్ట్రములు యుద్ధమునకు పోరాదనువారిసంఖ్య తక్కువై నావలరక్షణకుగాను శత్రువుతో తగినరీతిగా పోరవలెనను వారిసంఖ్య ఎక్కువగుచున్నది. వారి సంఖ్య హెచ్చుట జర్మనీకి ఆదుర్దా కలుగజేయుచున్నదో లేదో గాని జపానుకు మాత్రము చాలా ఆందోళనకరముగా నున్నది.

డచ్ ఈస్టిండీసు అభిప్రాయము

బటేవియా, అక్టోబరు 20:—

జపాను వెంటనే క్రొత్తయుద్ధములు పెట్టుకొనక పోవచ్చును, కాని బ్రిటను అమెరికా సంయుక్త రాష్ట్రములపట్ల జపానుకు మొదటి నుండియుగల ద్వేషభావము క్రొత్త మంత్రివర్గమువారి యాజమాన్యమున మరింత హెచ్చునను సంగతిని మరువరాదని డచ్ ఈస్టిండీసు పత్రిక హెచ్చరిక తెలుపుచున్నది.

తాయిలాండు వైఖరి

బ్యాంకాకు, అక్టోబరు 20:

తాయిలాండు తటస్థముగా నుండునను పాటనే తాయిలాండుప్రముఖులు మరలపాడుచున్నారు. తాయిలాండు బ్రిటిషు పక్షము వహించుచున్నదని వొకజపాను పత్రిక టోజోగారి క్రొత్త మంత్రివర్గము ఏర్పడినతర్వాత సంపాదకీయములనువ్రాయుటవల్ల తాయిలాండుపైన జపాను కన్ను వేసియున్నదని కొందరనుకొనుచున్నారు.

సింగపూరు, అక్టోబరు 20:—

"జపాను క్రొత్తమంత్రివర్గంలో అనుకొన్నంతమంది సైనికాధికారులు లేరు. తాయిలాండును జయించుటకు పలసిన సైన్యములు తాయిలాండు పరిహద్దుకు ఇంకను కొనిరాలేదు. తూర్పురష్యాపై పోవుట కన్న దక్షిణమున తాయిలాండు మొదలగు దేశములపై పోవుటయే జపానుకు సులభము" అని మలయావారి అభిప్రాయము.

టోకియో, అక్టోబరు 20:—

జపాన్ విదేశాంగమంత్రి కార్యాలయము ప్రకటించు పత్రికయగు టైమ్సు అండు అడ్వర్టైజియరు ఇట్లువ్రాసినది:—

"టోజోగారి మంత్రివర్గము సైనికాధికారుల మయమగు మంత్రివర్గముగా నుండునని విదేశీయులు చేసిన ఊహాపోల్లయినది. జపానులో సైనికరాజ్యము వలయునని వారూహచేసిరి. కొనాయి మంత్రివర్గములోకన్న ఈ మంత్రివర్గములో ఎక్కువ సైనికప్రాబల్యము లేదు. కొనాయి మంత్రివర్గ మనుసరించుచుండిన విదేశాంగవిధానమునుమారదు. తన పట్ల ఆనుకూల్యము చూపని అమెరికా సంయుక్తరాష్ట్రములు మొదలగు దేశములతో ఒడంబడిక కుదుర్చుకొనుటకే జపాను ప్రయత్నించినది. నూతనవ్యవస్థ ఏర్పరచి తూర్పుఆసియాను అభివృద్ధిపరచుట, వైనాను దారికి తెచ్చుట, ఇవియే,అప్పుడు ఇప్పుడును గూడ జపాను విదేశాంగ విధానముయొక్క మూలసూత్రములు. జపాను మాటలకు చేతలకు భేదములేదు."

జపానుసైన్యము ఎక్కడ ఎంతయున్నది?

చుంకింగు, అక్టోబరు 20:—

వైనా ప్రభుత్వాధికారి యిట్లు వివరించెను:—

"దక్షిణ ఇండోచైనాలో 60 వేలమంది జపాను సైనికులు మాత్రమేయున్నారు గాని లక్షకాదు. 150 జపాను విమానము లిచ్చటనున్నవి. జపాను టాంకులదళములు ఇండోచైనాలో తాయిలాండు పరిహద్దువద్ద మంచబడినవి. తాయిలాండు పరిహద్దువద్ద జపాను వారు ముండ్లతీగెలతో రక్షణ ఏర్పాటుచేయుచున్నారు. జపాను యుద్ధనావలు సైనికరవాణా నావలు సయాంసముద్రమునకు క్రమాక్రమముగా సముద్రమునకు హైనాన్ ద్వీపమునకు మధ్యనున్న స్థలములలోనున్నవి.

తూర్పురష్యా పరిహద్దుదగ్గరనున్న మంచూరియాలో 8లక్షల జపాను సైనికదివిజనులు చేర్చబడుచున్నవి.

ఉత్తరచైనాలోని కార్మికులను దక్షిణ మంగోలియాకు మంచూరియాకు మధ్య ఒక రోడు నిర్మించుటకై జపానువారు నియమించిరి. దక్షిణమంగోలియాలో కల్గానునుండి మంచూరియాలో టోలూనువరకు ఈరోడు పోవును."

జపాను యుద్ధనావము మునుగుట

పాంఘే, అక్టోబరు 20:—

వైనాలో అన్నామైయు, కియాంగ్సీ రాష్ట్రముల పరిహద్దుదగ్గరనున్న మటాంగునుండి ప్రేల్చబడిన శిరంగిసుద్దు ఒక జపాను యుద్ధనావను ముంచివేసెను.

విశాఖపట్నంలో ఆంధ్రవారోత్సవములు

ఆంధ్రుల గురించి శ్రీ బాపినీడుగారి ఉపన్యాసం

(స్వకీయవిలేఖరి)

విశాఖపట్నం, అక్టోబరు 18:—

విశ్వకళాపరిషత్ సంఘయాజమాన్యమున జరుగుచున్న ఆంధ్రవారోత్సవముల సందర్భమున ఐదవదినము సాయంత్రం శ్రీ తిక్కవరపు లక్ష్మీనారాయణరెడ్డి సభాభవనమున సభ జరుపబడెను. విశ్వకళాపరిషత్తులో వాణిజ్యశాఖా ప్రధానోపన్యాసకులైన శ్రీ అవధరాల శేషగిరిరావు పంతులుగారు సభకధ్యక్షతవహించిరి.

మాజీ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ మాగంటి బాపినీడుగారు "ఆంధ్రులు" అను విషయమును గూర్చి ప్రసంగించుచు ఇట్లు చెప్పిరి:—

ఆంధ్ర విశ్వకళాపరిషత్తువారు ఆంధ్రవారోత్సవములు జరిపించుచున్నందుకు మనము సంతోషింపవలసిన దే. కాని నిజంగా మన ఆంధ్రులను గూర్చి మనకే తెలియకపోవుట చాల శోచనీయమైన విషయము.

ఆంధ్రరాష్ట్రమునందేకాక బొంబాయి, మైసూరు, సుమెత్రా, బర్మా మున్నగు ఇతరరాష్ట్రాలలో కూడ మనఆంధ్రులనేకులున్నారు. వారిని గూర్చి మనకేమియు తెలియుటలేదు.

ఆంధ్రదేశంలో అనేక పరిశ్రమలున్నవి వాని యభివృద్ధి వికాసములనుగూర్చి మనకు సత్యవివరములేమియు తెలియవు. అశ్లేదైనిక,వారపత్రికలు మన దేశములోఅనేకములున్నను, వాని కితరభాషలలో ప్రకటింపబడు పత్రికలతో సమానమైన వ్యాప్తిలేదు.

పూర్వము ఆంధ్రులొక మహాసామ్రాజ్యమును స్థాపించి ఉన్నత స్థితిని పొందిరనుట నిజమే. ఆ ఔన్నత్యముతో పోల్చిచూచుకొన్నచో మన మిపుడు అధఃపతితులమైయున్నామని చెప్పవచ్చును. ఈ వ్యత్యాసమునకు కారణమూహించి వానిని సవరించుటకు మనము ప్రయత్నించవలెను.

ఆంధ్రులలో ఉద్రేకము, ప్రోత్సాహము ఉత్సాహము మెండలగు సద్గుణములు బహుళముగా ఉన్నవని వారి మానసికతత్వమును పరిశీలించినచో స్పష్టపడగలదు.

ఆంధ్రులలో సద్గుణము లధికంగాఉన్నను, వారి పతనమునకు కారణములైన లోపములు కూడ కొన్ని కలవు. వారిలో వ్యక్తిత్వము, ఐకమత్యము తక్కువ. ఆత్మస్తుతి, పరనింద విశేషము తమలో ఉన్న గుణ పరంపరనే నశింపచేయు అభిమానభావము సున్న. పూజనీయులైన పురుషులు ఆంధ్రులలో వివిధశాఖలలో ఉన్నారు!

సంగీతములో త్యాగరాజస్వామి, సంస్కరణములో శ్రీ వీరేశలింగం పంతులుగారు, దేశసేవలో శ్రీ నాగేశ్వరరావుగారు, ప్రకాశంగారు, పట్టాభిగారు, సాంబమూర్తిగారు మున్నగు పేర్కొనదగినవారనేకులున్నారు

వారి త్యాగమునకు సర్వవిధముల ప్రశంసించి పూజింపక పోవుట అట్లుండగా వారిని అర్హతీతిని సంస్మరించుట కూడ మనలో కన్పడదు. మనలో గొప్ప ఉపన్యాసకులు, మహాకవులు, కళారాధకులు, చాలమందిఉన్నారు. వారిని శ్లాఘించి ప్రోత్సహించుటకుబదులుగా విమర్శించుట మన అలవాటు. మనలో అనుకరణము ఎక్కువ.

దానధర్మాలలోగాని, విత్తంతు వివాహము, హరిజనోద్ధరణ, అంతఃశాఖా వివాహములు, మద్యపాన నిషేధము మున్నగు సంస్కరణలలో గాని మనము నెనకపడము. కాని మనలో ప్రోత్సాహం లేకపోవుట అట్లుండగా అసూయా, ద్వేషములు హెచ్చుగా ఉండుటచేత పైసుసంపాలేమీ ఔన్నత్యమును పొందడానికి అవకాశములు కనబడుట లేదు. నూతనాభిప్రాయాలు గలయువకులు లెవరైనా గ్రంథములు వ్రాసినచో వానిని ఆదరించువారు తక్కువ.

ఆంధ్రదేశం అభివృద్ధి చెందాలంటే ఆంధ్రుల మానసికతత్వంలో మార్పు కలగాలి. మనకు తప్పక అనుసరింపదగిన ఏకైక నాయకు డెందుకు లేడు, ఇట్టి భావాలు మనలో మరం చర్చించుకొని భారతదేశ భావి భాగ్యోదయానికిని, ఆంధ్రోన్నత్యమునకును పాటుబడవలెను" అని చెప్పిరి.

స్థానికసంస్థలు

కాంగ్రెసువారభ్యర్థులుగా నిలువగూడదు

ఆచార్యకృపాలనీగారి ప్రకటన

వార్ధా, అక్టోబరు 20:—

భారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి ఆచార్యకృపాలనీగారివాళ్ళ యీలాగు ఒక ప్రకటనచేశారు.

"స్థానికసంస్థల యెన్నికలకు కాంగ్రెసువారిని కాంగ్రెసుసంఘాలవారు అభ్యర్థులుగా నిలుపగూడదు. శాసనసంఘాలు, మ్యునిసిపలుసంఘాలు, జిల్లాబోర్డులు మొదలైనవాటిలో సభ్యులుగావున్న కాంగ్రెసువారిలో సత్యాగ్రహం చెయ్యడానికి అర్హులైనవారందరూకూడా సత్యాగ్రహం చెయ్యవలెననిమహాత్ముడు నిర్ధారణగా చెప్పాడు. అందువల్లనే శాసన సంఘాలలో సభ్యులుగావున్న కాంగ్రెసువారు మిక్కిలి హెచ్చుమంది యీసారి సత్యాగ్రహం చేశారు. కాబట్టి సత్యాగ్రహం జరుగుతున్నంత కాలమూ దేశంలో స్థానికసంఘాల జనరలు ఎలెక్షనలతో కాంగ్రెసు సంఘాల కేలాటి సంబంధమూ వుండిగూడదని నిశ్చయించబడెను. మధ్యరాష్ట్రాలలో జబ్బలుపూరు మ్యునిసిపలు సంఘసభ్యుల ఎన్నికలు త్వరలోనే జరుగుతాయి. ఆ ఎన్నికలలో కలుగజేసుకోవద్దని మహాకోసల రాష్ట్రీయ కాంగ్రెసు సంఘంవారికి తెలియజేయబడెను."

డా॥ రాజేంద్రప్రసాదు, సర్దారు వల్లభాయిపటేలు ఆచార్యకృపాలనీగార్లు మొదలైన కాంగ్రెసు ప్రధాననాయకు లిప్పుడు సేవాగ్రామంలోవున్నారు. వీరున్నూ, మహాత్ముడున్నూ కలసి ఆలోచించి యీలాగు నిర్ణయించినందువల్లనే కృపాలనీగారీలాగు యీ ప్రకటనను చేశారని తెలిసింది.

(అ. ప్రె)

సేవాగ్రామంలో కాంగ్రెసునాయకులసభ

ఖా. బ అల్లాబక్సుగారు వార్ధాకు బయలుదేరుట

బొంబాయి, అక్టోబర్ 20:—

ఈవారంలో సేవాగ్రామంలో చాలామంది కాంగ్రెసు నాయకులున్నూ, గాంధి మహాత్ముడున్నూ కలసి కాంగ్రెసుయొక్క ప్రస్తుత స్థితిని గురించి సంభాషిస్తారు. ఈ సంభాషణలలో పాల్గొనుటకు సింధు ప్రధానమంత్రి ఖానుబహదరు అల్లాబక్సుగారు ఢిల్లీనుంచి పంజాబు మెయిలులో యీవార్త మధ్యాహ్నం 2 గంటలకు బొంబాయివచ్చారు. వీరీవార్త సాయంకాలం కలకత్తా మెయిలులో వార్ధా వెళుతారు.

నేను సేవాగ్రామంలోచేయవలసిన ముఖ్యమైనపని మరేదీలేదు. నేను చర్చించవలసిన విషయంకూడా యేమీలేదు. హిందూ ముస్లిం మతాలవారికి సామరస్యమును కలిగించుటకు మళ్లీ ఒకసారి ప్రయత్నించుటకిది మిక్కిలి అనుకూలమైన సమయము అని అసఫాలీగారు చెప్పారు గాని ప్రస్తుత సమయంలో అటువంటి విశేషమేమీ నాకు కనబడలేదు. అయినప్పటికీ హిందూ ముస్లిం సామరస్యంకోసం యెప్పుడు యెవరు ప్రయత్నించినా నే నందులకు అనుకూలుడనుగానే వుంటాను అని అల్లాబక్సుగారు మా విలేఖరితో చెప్పారు. వీరు యీనెల 28 వ తేదీని వార్ధానుంచి మళ్లీ బొంబాయి వస్తారు.

బెంగాలు నాయకుల రాక

వార్ధా, అక్టోబరు 20:—

ఇప్పుడు సేవాగ్రామంలోవున్న కాంగ్రెసు నాయకులందరుకలసి ఆలోచిస్తున్నారు. సి. రాజగోపాలాచారిగారు రేపు పొద్దున్న వస్తారు. కలకత్తా నుంచి కిరణాంకరరాయిగారు మొదలయిన కాంగ్రెసు నాయకులు చాలామంది సేవాగ్రామం వచ్చారు. రేపు మధ్యాహ్నం గాంధిమహాత్ముడున్ను యిక్కడవున్న కాంగ్రెసు నాయకులందరున్ను రాజకీయ పరిస్థితులనుగురించి ఆలోచిస్తారు.

సంయుక్త రాష్ట్రాల మాజీ ప్రధాన మంత్రి పండిత గోవింద వల్లభ పంతుగారిని యీ మధ్యనే పదిలేశారు. వెంటనే సేవాగ్రామం రావలసిందని వీరికికూడా తంతివార్తను పంపినట్లు తెలిసింది.

బెంగాలు నాయకులు బెంగాలు సమస్యను గురించి మహాత్మాగాంధి, రాజేంద్ర ప్రసాదు, వల్లభాయి పటేలుగార్లతో మాట్లాడుతారు. (అ. ప్రె)

సి. రాజగోపాలాచారి

వార్ధా, అక్టోబరు 21:—

మద్రాసు మాజీప్రధాని శ్రీ సి. రాజగోపాలాచార్యారుగారు, సింధు ప్రధాని ఖానుబహదూరు అల్లాభక్షుగారు నేడు యిచటదిగిరి.

బ్రెడ్, వెన్న ఈస్వల్పాహారము తిన్నప్పటికి కష్టముగా నుండెను
నరములబలహీనత, అజీర్తి, వీటిచే తీవ్రమే పాడైనవి
క్రొత్తటోపి లేకున్నను మానెగాని
Yeast-Vite
ఇన్వింగ్స్ ఈస్టువైట్ టానిక్‌బిళ్లలు లేకుండ యుండజాలను
అయ్యా, కొన్నిఏండ్లబట్టి నరములబలహీనత, అజీర్తివిటిచే ఎక్కువగా బాధపడుయంటిని. ఎంతోడబ్బు ఖర్చుపెట్టి పత్రికలలో ప్రకటితమైన అన్నిమందులను సేవించితిని. అయితే మీఈస్టువైట్ బిళ్లలు మాత్రము అద్భుతమైనవి. ఒకసంవత్సరమునుండి ఈ బిళ్లలను కొనుచున్నాను. ఇంతకుముందు బ్రెడ్ వెన్నకూడా తిని జీర్ణించుకొనలేకయుంటిని. ఇప్పుడన్నచో ఏపదార్థమునైనను తినగలను. నాబరువుకూడా హెచ్చినది. పటుత్వముతో ఒక నూతనస్త్రీనైనాను.
విసుడిసెముతో కష్టపడు నాకు, నా 12 ఏండ్లబిడ్డకు అద్భుతమైన గుణము చూపినది. పడిసెము ప్రారంభించిన తక్షణమే బిళ్లలను సేవింతుము. బస్సు, రైలుప్రయాణములలో జబ్బుగానున్న ఈబిళ్లలను సేవించి వీటిసామర్థ్యమును రుజువుపరచినాను.
గర్భిణిస్త్రీ యొకతో రొమ్ముమంటతో బాధపడుచుండ దీనిని సేవించెను. ప్రపంచమందుండు ఏవస్తువు లేకపోయినను ఈబిళ్లలు లేకుండయుండజాలరు. నా స్నేహితురాలు ఒక లేడీడాక్టరు ఈబిళ్లలను పరీక్షించి వీటి గుణమును నాతో చెప్పినది. మీబిళ్లల సామర్థ్యమును ఈవిధముగా ఒకరినుండి మరొకరికి అందజేయుచున్నాను. నాకు క్రొత్తటోపి లేకున్న మానెగాని మీ బిళ్లలు మాత్రము లేకుండయుండజాలను. ఇట్లు,
మిసెస్ ఎన్, ఎ. (Mrs. N. G.)
అయ్యా, మీ ఈస్టువైట్‌బిళ్లలు అద్భుతమైనవని తెలుపుచు మరొకతి తర్వాత మ్రాయుచున్నాను. నరములచాపుతో ఎక్కువ దారపడుయుంటిని. చేటలు ఏపనినిచాయుండ నుండెను. 4 సీసాల బిళ్లలను సేవించునరికి పూర్తిగా గుణమైనది. నా